




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 305 | ది. 2-2-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## పీఎం కృషి యోజనతో 1.70 కోట్ల మందికి ప్రయోజనం..




**న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** 1.7 కోట్ల రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా కొన్ని ప్రతిపాదనలను నిర్మల సభకు వినిపించారు. రాష్ట్రాలతో కలిసి దేశ వ్యాప్తంగా పీఎం కృషి యోజన కింద అగ్రికల్చరల్ డిస్ట్రిక్ ప్రోగ్రామ్‌ను ఆరంభిస్తున్నట్లు తెలిపారు. బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటుతో పాటు, కంది, మినుములు, మసూర్లను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు..

# కాంగ్రెస్ లో ముసలం..

● 10 మంది ఎమ్మెల్యేల తిరుగుబాటు.. కేసీఆర్ అన్నట్టే కొడుతున్నాడా..? ● కాంగ్రెస్ అంటేనే కయ్యాల పార్టీ.. ● ఎక్కడా ప్రశాంతంగా ఉండదు. ● గొడవలు, వర్గపోరు.. ● ఎవరికివారు మాట్లాడడం ఆ పార్టీ లో చాలా కామన్.



**హైదరాబాద్,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అలకలు, ఆధిపత్య పోరు మధ్య 14 నెలల పాలన పూర్తిచేసుకుంది. బొటా బొటి మెజారిటీ ఉన్న రేవంత్ సర్కార్ బలం పెంచుకునేందుకు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంది. కానీ, వారు కూడా ప్రభుత్వంతో అంటీ ముట్టనట్లుగానే ఉంటున్నారు. ఇలాంటి తరుణంలో తాజాగా పది మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇవి ఆ పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఒక మంత్రికి వ్యతిరేకంగా జడ్చర్లలోని ఒక ఫాం హౌస్ లో రహస్యంగా భేటీ అయినట్లు తెలిసింది. సుమారు గంట పాటు మంత్రి తీరుపై చర్చించారని సమాచారం. మరో మారు కూడా సమావేశం కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

**సీఎంకు ఫిర్యాదు..** రహస్య భేటీకి ముందు రోజు పది మంది ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసినట్లు సమాచారం. మంత్రి తమను పట్టించుకోవడం లేదని వారు సీఎంకు ఫిర్యాదు చేశారని తెలిసింది. అయితే సీఎం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయి భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారని ప్రచారం జరుగుతోంది. మరో సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు ఎవరు.. ఏ మంత్రికి వ్యతిరేకంగా సమాచారం అందవలసి ఉంది అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే కుమ్ములాట మొదలైంది. బహిరంగ విమర్శలు చేయడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వంటివి కొనసాగాయి. వాటినీ సీఎం చక్కదిద్దారు. ఇప్పుడు 14 నెలల తర్వాత మరోమారు అధికార పార్టీలో లుకలుకలు బయట పడ్డాయి. రహస్యంగా ఎమ్మెల్యేలు భేటీకావడం చర్చనీయాంశమైంది.

**చాలా మందిలో అసంతృప్తి..** ఇదిలా ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా మంత్రివర్గ విస్తరణ జరుగలేదు. రేపు మాపు అంటనే కాలం వెల్లదీస్తున్నారు. దీంతో పదవులు ఆశిస్తున్న చాలా మంది సర్కార్ తీరుపై అసంతృప్తితో ఉన్నారు. నామినేటెడ్ పదవులు కూడా చాలా వరకు కాళీగా ఉన్నాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలపైనా ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఎస్సీ రిజర్వేషన్ అంశంపై పార్టీలోని మాల, మాదిగ ఎమ్మెల్యేల మధ్య విభేదాలు పొడచూపాయి. వివేక్ వెంకటస్వామి, సంపత్ మధ్య బహిరంగంగానే మాటల యద్ధం జరుగుతోంది. ఈ పరిణామాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేస్తాయో అన్న టెన్షన్ క్యాడర్లో కనిపిస్తోంది. మరోవైపు కేసీఆర్ ప్రకటన చేసిన రెండు రోజులకే అసమ్మతి సమావేశం వెలుగులోకి రావడంతో కేసీఆర్ కాంగ్రెస్ ను గట్టిగా కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్న చర్చ మొదలైంది.

# వచ్చే వారం కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు

● నిర్మలా సీతారామన్ సంచలన ప్రకటన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** కొత్త ఆదాయపు పన్ను చట్టంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు - వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు సమ్మతిని సులభతరం చేయడానికి ఉద్దేశించిన ప్రత్యక్ష పన్ను చట్టం - వచ్చే వారం ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2025 ను కేంద్రమంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కొత్త ఆదాయపు పన్ను చట్టం గురించి కీలక ప్రకటన చేశారు. కొత్త చట్టం పన్నులను లెక్కించడం, రిటర్న్ ఫైల్ చేయడం లాంటి వాటిని సులభతరం చేస్తుంది. ఇతర అంచనాల మధ్య ప్రభుత్వం ఆర్థిక సంవత్సరం (FY) vis-a-vis అకౌంటింగ్ ఇయర్ (AY) భావనను రద్దు చేస్తుంది. వేతన జీవులకు పరిష్కారాన్ని చూపే విధంగా దేశంలో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని రూపొందిస్తామని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం వచ్చే వారం కొత్త బిల్లును తీసుకువస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో 1961 నాటి ఆదాయపు పన్ను చట్టం అమలులో ఉంది.

# వార్తప్రభ - 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన బండి రమేష్



**కూకట్‌పల్లి,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగెత్తి చూపుతూ ముందుకు వెళ్తున్న "వార్త ప్రభ" దినపత్రిక ఇలానే ప్రతి దానిలో ముందుండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. .శనివారం బాలానగర్ లో 2025 నూతన సంవత్సర "వార్తా ప్రభ" తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ,వార్తా ప్రభ తెలుగు దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ పత్రికా విలువలను కాపాడుతూ, వార్తలు రాస్తూ ప్రజాధరణ పొందాలని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలని సూచించారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, అవినీతి అక్రమాలను, బయట పెడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి యుగంధర్ రెడ్డి, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,తుము వేణు,రమేష్, కృష్ణ రాజ్ పుత్, ఆయాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి కేంద్రం వరాల జల్లు..

● కేటాయింపులు అదిరిపోయాయి




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** కేంద్ర వార్షిక బడ్జెట్ (2025-26)ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. మొత్తం రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్లో మధ్యతరగతి ప్రజానీకంతో పాటు వేతన జీవులకు భారీగా ఊరట ఇచ్చారు. శాఖల వారీగా చూసుకుంటే.. రక్షణ శాఖకు ఏకంగా రూ.4.91 లక్షల కోట్లు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణ శాఖకు రూ.2.66 లక్షల కోట్లు కేటాయించారు. బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. రాష్ట్రానికి ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతే ఏడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం. మొత్తం గా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు బడ్జెట్లో పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది.

**ఏపీకి ప్రాజెక్టుల వారీగా ఎంత ఇచ్చారో ఇప్పుడు చూద్దాం ..** పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు విశాఖ స్టీల్కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికిరూ. 162 కోట్లు లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు

# హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది: సీఎం చంద్రబాబు

● అన్నమయ్య జిల్లాలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన ● మోటకట్ల గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ ● లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోల అందజేత



**మోటకట్ల, ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** ఏపీ ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లా మోటకట్లలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సామాజిక పెన్షన్లను స్వయంగా అందించారు. ఓ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆటోడ్రైవర్లతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోటకట్ల గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారని వైసీపీ నాయకత్వంపై మండిపడ్డారు. అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఐదేళ్లు నష్టపోయారని, ప్రజల్లోనూ ఆలోచనా విధానం మారాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక, హైదరాబాదులో అడుగడుగునా తన కృషి ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. అప్పుడు హైదరాబాదును అభివృద్ధి చేశాం... ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నడుం బిగించామని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాటతో భ్రష్టుపట్టించారని విమర్శించారు. యువతకు సరైన భవిష్యత్ ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసే సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మండలాల పరిధిలో టెక్ టవర్లు నిర్మిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తుండడం శుభసూచకం అని, ఆరు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ తో ముందుకెళుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యమని తెలిపారు.

# ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఏబీ వెంకటేశ్వరరావు

**అమరావతి,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు (ఏబీవీ) నియమితులయ్యారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. గతంలో జగన్ ప్రభుత్వం రెండు సార్లు ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. మొదటి దఫా 2020 ఫిబ్రవరి నుంచి 2022 ఫిబ్రవరి 7 వరకు.. రెండోసారి 2022 జూన్ 28 నుంచి 2024 మే 30 వరకు సస్పెన్షన్ విధించింది. ఆ కాలాన్ని విధులు నిర్వహించినట్లుగా క్రమబద్ధీకరిస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్ కాలంలో ఏబీవీకి ఇవ్వాల్సిన మొత్తం వేతనం, అలవెన్సులు చెల్లించాలని స్పష్టం చేసింది. సస్పెన్షన్ వేటు పడకపోతే ఎంతమొత్తం ఇవ్వాలో ఆ మేరకు చెల్లించాలని ఆదేశించింది. ఏబీవీపై నమోదు చేసిన అభియోగాలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే.

# వ్యవసాయ రంగానికి మరింత ఉత్తేజం ఇచ్చిన బడ్జెట్

● వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు



**అమరావతి,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఋజువయ్యిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ కేవలం ఒక తరగతికో వర్గమునకో పరిమితం కాకుండా అభివృద్ధి మరియు సంక్షేమ ములలో అన్ని వర్గాలను ముఖ్యముగా రైతులు ,మహిళలు ,యువత మరియు మద్యతరగతి తదితర అన్ని వర్గాల అభివృద్ధి కేంద్రీకృత బడ్జెట్ గా నిలిచిందని తెలియచేసారు . ఈ రోజు ప్రతిపాదించిన ? 50,65,345/- కోట్ల రూపాయల బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి ?1,71,437 /- కోట్ల రూపాయలను కేటాయించి వ్యవసాయ రంగ కేంద్రీకృత బడ్జెట్ గా నిలిచి రైతుల మన్నలను పొందిందని తెలిపారు .ముఖ్యముగా కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఋణ పరిమితి ని 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచడం, అధిక దిగుబడులు నిచ్చే వంగడాల రూపకల్పన కు విత్తన జాతీయ మిషన్ ఏర్పాటు, మత్స్య సంపద అభివృద్ధికి మరింత చేయూత ఇవ్వటం ద్వారా రాష్ట్రములోని ఆక్వా రైతుల కు తోడ్పాటు కలిగిందని కొత్తగా అస్సాం లో యూరియా ప్లాంట్ కు ఆమోదం ద్వారా యూరియా సరఫరా లో కొరతను తగ్గించే అవకాశం మఖాన బోర్డు మరియు ఇతర పరోక్ష గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించడం ద్వారా ప్రధాన మంత్రి వికసిత భారత్ సాధన లక్ష్యం కు మరింత దగ్గరయ్యిందని వ్యాఖ్యానించారు.


## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, పటమట, ఎన్‌టిఆర్ సర్కిల్, భద్రయ్యనగర్, డోరు నెం.59ఎ-15-31/1 కాపురస్తుడు కానుమూరి శేషగిరిరావు గారి కుమారుడు కానుమూరి నాగేంద్రరావు అను నేను ది.20-01-2025వ తేదీన ఆటోనగర్‌లోని ఆధార్ కేంద్రం దగ్గరకు ఆటోలో వెళ్తుండగా పాస్‌పోర్టు నెం. HYDU04125991 మరియు ఇతర డాక్యుమెంట్సు ఉన్న కవర్‌ను ఆటోలో మరచిపోయినాను. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9966230444


# మౌనంగానే వ్యూహాలు రచిస్తున్న మాజీ సీఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారు. చాలా మంది రాష్ట్ర ప్రజలకు, కొందరు వైసీపీ ఫ్యాన్స్ కి సైతం జగన్ నిన్నటివరకూ లండన్ పర్యటనలోనే ఉన్నారని తెలియదు. ఎన్నికల తరువాత జగన్ చాలా అంటే చాలా సైలెంట్ కావడమే అందుకు కారణం. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అనుకున్నారో.. లేదో వైనాట్ 175 అన్న ఆయనకు కేవలం 11 సీట్ల తీర్పు నుంచి ఇంకా కోలుకోన్నారో లేదో. ఏదో అడపా దడపా ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప ఆయన ఈ 7 నెలల కూటమి పాలనపై పెద్దగా స్పందించిందేమీ లేదు. జగన్ అసమర్థతనో, ఆయన వైఫల్యాలు అంటూ ప్రశ్నించడం కాదు. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేసేందుకు ఓ బలమైన ప్రతిపక్షం కావాల్సిన అవసరం ఉందని దానర్థం . ఈ ఆరేడు నెలల కాలంలో వైసీపీ అధినేత జగన్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అత్యంత ఆప్తులు అనుకున్న వాళ్లంతా ఒక్కొక్కరుగా పార్టీకి దూరం అయిపోతున్నారు. కొందరు పదవీ కాంక్షతో టీడీపీ, జనసేనల్లో చేరితే.. మరికొందరు కూటమి ప్రభుత్వంలో చేరి సైలెంట్ అయిపోయారు. వైసీపీప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాటల దాడిచేసిన గుడివాడ కొడాలి నాని శీతాకాల సుప్తావస్థలో ఉన్నారా అనిపిస్తుంది. మరోవైపు మాజీ మంత్రి పేర్ని నాని పీడీఎస్ బియ్యం స్కామ్ లో లాక్ అయిపోయారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా మాట్లాడితే భారీట్రో లింగ్ ను ఎదుర్కోవాల్సి వస్తోంది. అన్నింటి కంటే పెద్ద షాక్ ఈ వారం తగిలింది. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీనే కాదు.. రాజకీయాలనే వదిలేశారు. పార్టీలో ఉన్న ఒక్కసీనియర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం తన అనుభవంతో మండలిలో ఏదో విధంగా వైసీపీ బండిని లాక్కొస్తున్నారు. ప్రతి పక్షం హోదా ఇవ్వలేదు. కాబట్టి అసెంబ్లీలో వైసీపీ ప్రాతినిథ్యం ఏమాత్రం కనిపించడం లేదు.పరిస్థితి ఇలా ఉంటే.. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తాం అన్నవన్నీ చేసేస్తాం అని చెప్పే పరిస్థితులు లేవు. రీసెంట్ గా ఎగ్జాం పుల్స్ రెండు పరిశీలిస్తే.. దావోస్ సదస్సు లో పెట్టుబడులే లేకుండా ఉత్తి చేతులతో సీఎం చంద్రబాబు , ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ తిరిగొచ్చినా ఇదేంటని ప్రశ్నించే నాథుడేలేడు. వైసీపీలో. జగన్ లండన్ లో ఫ్యామిలితో టైమ్ స్పెండ్ చేస్తుంటే.. మాట్లాడటానికి నోరెత్తిన గుడివాడ అమర్నాథ్ ని దావస్ -5 డిగ్రీలంటూ కూటమి నాయకులు ఆడేసుకున్నారు. ఇక నగరి ఆర్కే రోజా సంగతి సరేసరి. ఆవిడ చిత్రం గా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు వెళ్లలేదు దావోస్ కిఅని క్వశ్చన్ చేశారు. రూరల్ డెవలప్మెంట్, అటవీ శాఖ మంత్రిదావోస్ కివెళ్లి పెట్టుబడులు తీసుకురావాలంటా ఇట్స్ ఓకే. రెండో ఉదాహరణ చంద్రబాబు మూడు నాలుగు రోజుల క్రితం సైలెంట్ గా ఓ ప్రెస్ మీట్ పెట్టారు. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాల హెల్త్ ఎంత బాగుంది ర్యాకింగ్ చేస్తే 18 రాష్ట్రాలు ఉంటే అందులో ఏపీఏకంగా 17వస్థానంలో ఉంది. మన కంటే మంచి పొజిషన్ లో బీహార్ కూడా ఉంది. మన పరిస్థితే దారుణం గతే ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన విధ్వంసానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు చంద్రబాబు. పనిలో పనిగా మేం ఇస్తామన్న ప్రభుత్వ పథకాలు అమలు చేయటానికి వీలు లేనంత స్థాయిలో ఈ అప్పుల భారం మీద పడింది కాబట్టి పథకాల అమలు సాధ్యపడటం లేదు అన్నారు. చంద్రబాబు ఆ డైలాగ్ వేసింది సూపర్ సిక్స్ అమలు చేయటం మా వల్ల కాదు అనా ప్రస్తుతానికి కాదు అనా క్వశ్చన్ చేసే నాథుడే లేడు వైసీపీలో. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఫర్ఫెక్ట్గా రన్ అవ్వాలంటే బలమైన ప్రతిప్రక్షాలు ఉండాలి. మాకు అసెంబ్లీలో అపోజిషన్ రోల్ ఇవ్వండో అని 11 సీట్లతోనే హోదా పేచీ పెట్టిన జగన్అసెంబ్లీకి వెళ్లటం మానుకున్నారే కానీ తనకు బలమైన మరో దారి ఉందని ఎందుకు మర్చిపోయారో తెలియటం లేదు. ఇన్ ఫాక్ట్ అర్థం కావటం లేదు. జగన్ గ్రాఫ్ చూస్తే రాష్ట్ర విభజన పూర్తై ఇక్కడ పాలన ప్రారంభించే టైమ్ కి ఆయన పార్టీకి అంతకు ముందు ఉన్న చరిత్ర కేవలం ఇద్దరు. వాళ్లమ్మ పులివెందుల ఎమ్మెల్యే, ఆయన కడప ఎంపీఅంతే. అక్కడ నుంచి మొదలైన వైసీపీప్రస్థా ప్రస్థానం.. 2014లో కీలక ప్రతిప్రపక్ష పాత్ర పోషించి 2019 వచ్చేసరికి 151 సీట్లు గెల్చుకుని చరిత్ర సృష్టించే స్థాయికి ఎదిగింది. ఎవరు అవునన్నా కాదాన్నా అదంతా జగన్ చరిష్మానే.టీడీపీలో లాగా వైసీపీకి లీడర్లు ఉండరు. ఉండేవాళ్లంతా జగన్ ఫోటో పట్టుకుని గెలిచిన వాళ్లే. సీమలో పెద్దిరెడ్డిరాంచంద్రారెడ్డి%ౌ% ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ లాంటివాళ్లు తప్ప ఇంకెవ్వరూ జగన్ కు చెప్పకుండా మాట కూడా మాట్లాడలేని పరిస్థితి. ఆ స్థాయిలో వైసీపీ పైజగన్ పట్టుం టుంది. మరిఅంత పట్టున్న నాయకుడు ఇప్పుడు ఈ స్థాయిలో సైలెంట్ అయిపోవటానికి కారణాలేంటో తెలియక సగటు వైసీపీ కార్యకర్త ఆవేదన అంతా ఇంతా కాదు. సరే జరిగిందేదో జరిగింది. ఈ ఫిబ్రవరి జగన్ 2.0 ను చూస్తారని.. ఆయన జిల్లాల పర్యటన చేసి మరోసారి పాదయాత్ర టైమ్ ఊపుతో జనాలతో మమేకమవుతారని వైసీపీ ప్రచారం చేసుకుంటోంది.మరి లీడర్లు దూరం అయినా జగన్ మళ్లీ పవర్ ఫుల్ కమ్ బ్యాక్ ఇస్తారా. ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజల గొంతుక గా మారి అడుగుతారా .? పులివెందుల పులి అని అభిమానులు పిలుచుకునే పిలుపునకు న్యాయం చేస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఢీకొడతారా పులివెందుల పులి పంజా విసిరేటైమ్ ఫిబ్రవరి నుంచి మొదలు కానుందా ఏపీ రాజకీయం ఎంత రంజుగా మారనుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడక తప్పదు.




## రోడ్లు, డ్రైనేజీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 1 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ మిథిల నగర్, ఆర్.కే లేఔట్ లోని విష్ణు ప్రియ ఎనక్లేవ్ లో సీసీ రోడ్, డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 12,00,000 రూ అలాగే డ్రైనేజీ నిర్మాణానికి 63,00,000 రూ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి .లాయక్, ఖాజా, అజయ్, హరి కృష్ణ రెడ్డి, సంతోష్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫై ఆక్సిస్ 5వ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 1 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి లోనిశ్రీ వెన్ సాయి టవర్స్ లో ఫై ఆక్సిస్ 5వ బ్రాంచ్ (వీసా కన్సల్టెన్సీ) వారు నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిధిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి బ్రాంచ్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిర కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 1 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్.రెడ్డి నగర్ లో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారు శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీ వాసులు ప్రతి ఒక్కరు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరచుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు సంపత్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,సతీష్ చక్రవర్తి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు వర్తింపజేయాలి

**- ఎం సిపి ఐ ఆధ్వర్యంలోఎంపిడిఓ కు వినతి**

**దంతాలపల్లి ఫిబ్రవరి 01(వార్తా ప్రభ)**కాంగ్రెస్ ప్రభుత్వం అందించే



సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పలు పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఎంసీపీఐ ఆధ్వర్యంలో దంతాలపల్లి ఎంపిడిఓ వివేక్ రామ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన లబ్ది దారులకు ఇవ్వకుండా పార్టీ కార్యకర్తలను ఎంపిక చేయడం సరిఅయింది కాదని అన్నారు అధికారులు చో రవతీసుకొని నిజమైన లబ్ది దారులను ఎంపిక చేయాలని ఎంపిడిఓ ఎం సిపిఐవపార్టీ ఆధ్వర్యంలోకోరారు,ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మోగిలి,బిచ్యనాయక్,మండల అధ్యక్షుడు గుగులోత్ కిషన్,దాస్రు,తదితరులు పాల్గొన్నారు

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై రావులపల్లి విమర్శ...

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01(వార్తా ప్రభ)**, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ కి గుండు సున్నా మిగిలిందని రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో 16 పార్లమెంటు స్థానాలు గెలిచి తెలంగాణ ప్రయోజనాలు కాపాడడం లో విఫలమయ్యాని ప్రజలు నమ్మి జాతీయ పార్టీలకు పార్లమెంటులో పట్టం కడితే కనీసం పార్లమెంట్లో తెలంగాణ ప్రయోజనాల పట్ల మాట్లాడటం కూడా కరువైందని పూర్తిగా తెలంగాణ ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని బీ ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు..

## ప్రజలు ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలి

**-డి ఎస్ ఎస్ రాష్ట అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు**




**జవహర్ నగర్, ఫిబ్రవరి,01:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలని డి.ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాచారం ఫైర్ విక్టిమ్ కాలనీలో శనివారం ట్రినిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎస్ ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ఎక్కువగా పేద ప్రజలే నివసిస్తున్నారని రెక్కాడితే గాని డొక్కాడని జీవన పరిస్థితి ఉన్నందువల్ల వైద్య సహాయానికి ఆర్థిక పరిస్థితి సహకరించ పోవడం వల్ల చాలామంది పేద ప్రజలు సరైన వైద్యం అందుకోలేక పోతున్నారని ,ఈ తరుణంలో కొన్ని హాస్పిటల్స్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ట్రినిటీ హాస్పిటల్ వారు 347 ఫ్రీ మెడికల్ క్యాంపులు నిర్వహించి సేవాభావంలో ముందు వరసలో నిలచడం అభినందనీయమని అన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో నాచారం ఫైర్ విక్టిమ్ కాలనీవాసులు, చుట్టుపక్కల కాలనీవాసులు పాల్గొని శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.అఖిల్, కోఆర్డినేటర్ ఎలిజిబెత్, క్యాంపు మేనేజర్ కార్తీక్, డి ఎస్ ఎస్ జవహర్ నగర్ యువజన విభాగం అధ్యక్షుడు మామిడిపల్లి పరమేశ్ చారి, డి ఎస్ ఎస్ జె ఎం సి అధ్యక్షులు అందే నరేందర్, సిస్టర్ మౌనిక, ఎం. సావిత్రి, శ్రీనివాస్, తదితరులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురువు విశ్వ నాయకులు!!

- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు
- ప్రతిభను పదును పెట్టే నిర్ణేతలు
- అమ్మ ప్రేమను పంచే నిర్మల మనస్కులు
- సృజనాత్మకతను పెంపొందించే మార్గదర్శకులు
- జ్ఞానాన్ని బోధించి ప్రసాదించే ఋషులు
- రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వనజ సేవలు అభినందనీయం
- గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ జింక మల్లేష్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**గురువు విశ్వ నాయకులుగా అభివర్ణించారు గోదావరిఖని గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ హెడ్ మాస్టర్ జింక మల్లేష్. ఈ మేరకు శనివారం ఆ పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయురాలుగా విశిష్ట సేవలు అందించి జనవరి 31వ తేదీన పదవీ విరమణ పొందిన టీచర్ కోల వనజను పాఠశాల టీచర్లు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి శ్లోకాలతో, పాటలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ మాట్లాడుతూ...... గురువులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు, ప్రతిభను పదును పెట్టే నిర్ణేతలు, అమ్మ ప్రేమను పంచే నిర్మల మనస్కులు, సృజనాత్మకతను పెంపొందించే మార్గదర్శకులు, జ్ఞానాన్ని బోధించి ప్రసాదించే ఋషులుగా కొనియాడారు. రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వనజ సేవలు అభినందనీయం అని ప్రశంసించారు. ప్రతి ప్రభుత్వ టీచరుకు పదవీ విరమణ రోజు వస్తుందని, ఆరోజు విద్యార్థులకు, సహచర టీచర్లకు దూరమయ్యే క్షణాలతో బాధను కలిగిస్తుందని అన్నారు. విద్యార్థులు తమ నృత్యాలతో రిటైర్డ్ ఉపాధ్యాయారానికి ఘనంగా వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.భవాని, చందనాపూర్ ప్రధానోపాధ్యాయు రాలు లక్ష్మి, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు లూర్దు మేరీ, టీచర్లు రమ, శాస్త్రి, మనోహర్, అరుంధతి, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీకటాయపాలెం గ్రామం నుండి స్వామి దేవరపెట్టే మహాయాత్ర

**హాజరైన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొర్రూర్ ఫిబ్రవరి 1(వార్తా ప్రభ)**సూర్యాపేట జిల్లా లో జరిగే పెద్దగట్టు జాతర సందర్భంగా, చీకటాయపాలెం గ్రామంలోశ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి దేవరపెట్టె మహాయాత్రలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని దేవరపెట్టెను తరలించే మహాయాత్రలో భక్తులతో కలిసి పూజా నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవరపెట్టె మా నియోజకవర్గం నుండి పోవడం చాలా సంతోషంగా ఉంది అని ఆమె పేర్కొన్నారు. దేవరపెట్టె మహాయాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ యాదవ్ కుల నిర్వాహకుల కృషిని ప్రశంసించారు. అలాగే, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో జాతరను నిర్వహించడం ఆనందకరమని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.దేవరపెట్టె లేదా బైకానిపెట్టె అనగా, పంచలోహాలతో తయారుచేసిన 33 విగ్రహాలను కలిగిన పూజా సామగ్రి. ఈ విగ్రహాలు భాగవత పంచవీరులు అయిన బాలదేవ, సంకర్షణ, వాసుదేవ, కృష్ణ, ప్రద్యుమ్న, సాంబలను సూచిస్తాయి ఆమె అన్నారు. ఈ దేవరపెట్టెను గుడారంలో ఉంచి పూజలు నిర్వహించడం పెద్దగట్టు జాతరలో ముఖ్యమైన భాగం అని ఆమె గుర్తు చేశారు...పెద్దగట్టు జాతరలో భాగంగా, దేవరపెట్టెను వివిధ గ్రామాల నుండి మహాయాత్రగా తరలించడం ఆనవాయితీగా ఈ ప్రాంతంలో ఉండడం శుభ సూచికమన్నారు. ఈ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని ఆమె కోరారు. దేవరపెట్టె మహాయాత్ర ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అని అన్నారు. ఈ మహాయాత్ర లో భక్తులు, నాయకులు, స్థానిక ప్రజలు జాతరను విజయవంతం చేయడానికి తమ సహకారం అందించడం మన సాంకృతి సాంప్రదాయాలను గౌరవించడం భావితరాలకు అందించడానికి ఐక్యమత్యానికి నాంది అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో, సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత పరిష్కార దిశగా రేగుల కుంట చెరువు అభివృద్ధి - ఏం.ఎల్. ఏ.అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీలో గల రేగుల కుంట చెరువు సుందరికరణలో భాగంగా రూ.60 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టనున్న మురుగు నీరు వ్యవస్థ మల్లింపు యు జి డి పైప్ లైన్ నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రేగుల కుంట చెరువు కు దశ దిశ మారినది అని,ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినది అని,మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నేడు చెరువును పునరుద్ధరణ చేసిన శుభసందర్భంగా చెరువు లో మురుగు నీరు కలవకుండా 60 లక్షల రూపాయల తో చెరువు చుట్టూ ఇరిగేషన్ శాఖ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న మురుగు నీటి మల్లింపు యు జి డి నిర్మాణం పనులు చేపట్టడం జరిగినది అని,యుజీడి పైప్ లైన్ నిర్మాణం పనుల ద్వారా చెరువు లో కలుషిత నీరు కలవకుండా ఉంటుంది అని,స్వచ్ఛమైన వర్షం నీరు తో చెరువు ఎప్పుడు కళకళ గా విరాజిల్లుతుంది అని,చుట్టపక్కల ప్రజలకు, వాకింగ్ వచ్చే ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యు జీ డి) నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టాలని,అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.చెరువు సుందరికరణ లో బాగుంగా అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం,పునరుద్దరణ పనులు,వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపట్టడం ద్వారా రేగుల కుంట చెరువును సుందర శోభితవనం గా తీర్చిదిద్దామని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సందీప్ రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ కలిసిన మందమర్రి ముస్లిం మైనార్టీలు ప్రజలు

**మందమర్రి ఫిబ్రవరి 1 (వార్తాప్రభ)** మందమర్రి మున్సిపాలిటీకి నూతనంగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ . రాజలింగు ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించటం జరిగిందిఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణానికి చెందిన మైనార్టీ ప్రజలు ఎండి అబ్బాస్ నిజాం శబ్బార్ మజార్ సలావుద్దీన్ కరీం మున్వర్ బాబా నియాజ్ సమీర్ తయ్యబ్ తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## ఆపరేషన్ స్మైల్ సక్సెస్!!

- 88 మంది చిన్నారులకు విముక్తి
- బుగ్గి పాలైన బాల్యానికి బడితో వెలుగులు
- రామగుండం సీపీ శ్రీనివాస్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి ఒకటి నుండి 31 వరకు చేపట్టిన ఆపరేషన్ స్మైల్ సక్సెస్ అయినదని ప్రకటనలో వివరాలను వెల్లడించారు కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. 88 మంది చిన్నారులకు విముక్తి కల్పించినట్లు తెలిపారు. బుగ్గి పాలైన బాల్యానికి బడితో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చైల్డ్ లేబర్, మిస్సింగ్ చైల్డ్ సమాచారం తెలిసినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098లో సంప్రదించాలన్నారు. డయల్ 100 చేసి అయినా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేర్చి వారి బాధను తీర్చే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను సిబ్బందిని సీపీ ఈ సందర్భంగా అభినందించినట్లు తెలిపారు.

## కీసర సీఐ వెంకటయ్యకు సన్మానం చేసిన - మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి..



**కీసర, నాగారం, ఫిబ్రవరి 01:(వార్తా ప్రభ)** కీసర పోలీస్ స్టేషన్ లో సేవలు అందించిన ఎస్ హెచ్ ఓ వెంకటయ్య ను కలిసి సన్మానం చేసిన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి. కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య చేసిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, శిలా సాగరం నాగులు, నక్క కిషోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి,ఉప్పులోజి కృష్ణ చారి, ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, మరియు శ్రీకాంత్ గౌడ్, పాల్గొనడం జరిగింది.

## ఫిబ్రవరి 7న జరగబోయే లక్షడప్పులు.. వేల గొంతులు'కార్యక్రమం విజయవంతం చేయండి

**పోస్టర్ ఆవిష్కరించిన, ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ సంఘాల నాయకులు**



**తొర్రూర్ ఫిబ్రవరి 01(వార్తా ప్రభ)** 30 ఏళ్లకు పైబడి మాదిగలు మాదిగ ఉపకులాలు చేసిన పోరాటపాటిమాకు, ఆగస్టు ఒకటి 2024 సుప్రీంకోర్టు,ఎస్సీ వర్గీకరణ అమలు చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 7 న హైదరాబాదులో జరిగే 'లక్ష డప్పులు.. వేల గొంతులు' మాదిగల భారీ ప్రదర్శనకు మాదిగలు మాదిగ ఉప కులాలు తరలిరావాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7 నాడు జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనను తొర్రూర్ మండలం నుంచి వేలాదిగా డప్పులతో బయల్దేరి విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల ఆకాంక్ష ఫలించిందని భావించామని, అయితే కొందరు స్వార్థపరులు బహిరంగంగా వ్యతిరేకించడం సరైనది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే దుష్టశక్తుల గుండెల్లో మాదిగ డప్పుల మోతలతో ఉక్కిరిబిక్కిరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాటమ్మ రాంబాబు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు, సోమారపు ఐలయ్య మాదిగ, దళిత రత్న గుండాల నరసయ్య, తొర్రూర్ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాదిగ, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాదిగ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాదిగ, ఎం వి ఎఫ్ సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, వెంకన్న మాదిగ, నకెర కంటి వెంకన్న మాదిగ, మల్లేష్ మాదిగ, ధర్మారపు నాగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ద్రౌపతి ముర్మ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్య తీసుకోవాలి.

**మణుగూరు ఫిబ్రవరి 01(వార్తా ప్రభ)**, భారత దేశ ప్రథమ పౌరురాలైన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ రాష్ట్రపతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు లింగంపల్లి రమేష్ తీవ్రంగా ఖండించారు.

# ఎడిటోరియల్

## ఇక ఢిల్లీ బాబాయ్ ఆయనేనా ?

వైసీపీలో చాలా కీలకమైన పరిణామాలు సంభవిస్తున్నాయి. రాజకీయ పార్టీలకు ఓటమి ఎంతటి చేదు అనుభవాలను ఇస్తుందో వైసీపీని చూస్తే అర్థం చేసుకోవాలని అంటున్నారు. గత ఏడాది ఇదే సమయానికి వైసీపీ అధికార వైభోగంతో నిండుగా రాజసంగా ఉండేదని గుర్తు చేసుకుంటున్నారు. ఇపుడు చూస్తే వైసీపీలో ఎవరుంటారో ఎవరు ఉండరో అన్నదే చర్చగా ఉంది. వైసీపీలో విజయసాయిరెడ్డి అన్న వారు లేకుండా పోతారని ఆయన పార్టీని వీడిపోతారని ఎవరైనా కలలో కూడా అనుకున్నారా అన్నది కూడా ఆలోచిస్తునారు. అంతటి పెద్దాయనే పార్టీకి వీడుకోలు పలికితే ఇక ఎవరు ఏమిటి అన్నది కూడా అర్థం కావడం లేదు అంటున్నారు. ఇక ఢిల్లీ రాజకీయాల్లో చూస్తే వైసీపీ తరఫున పెద్ద దిక్కుగా ఉండే విజయసాయిరెడ్డి తప్పుకున్నాక జగన్ సొంత బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి పరపతి ఒక్కసారిగా పెరిగిపోయింది అని అంటున్నారు. ఆయన గత ఏడాది మార్చిలో రాజ్యసభకు ఎన్నిక అయ్యారు. ఆయనను జగన్ వైసీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమించారు. అప్పటిదాకా ఆ పదవిలో ఉన్న విజయసాయిరెడ్డిని తప్పించి ఈ పదవిని వైవీకి ఇవ్వడంతోనే విజయసాయికి పార్టీ అధినాయకత్వానికి కొంత గ్యాప్ ఏర్పడింది అని అంతా అనుకున్నారు. అయితే అది కాస్తా చివరికి ఆయనే పార్టీని వీడిపోయేలా చేసింది అని అనుకున్న వారూ ఉన్నారు. ఇక వైవీ సుబ్బారెడ్డిని జగన్ ఎంపిక చేయడం వెనక ఇలాంటి పరిణామాలు వస్తాయని ముందే ఊహించారా అన్న చర్చ కూడా సాగుతోంది. మరో వైపు చూస్తే వైసీపీకి ఇపుడు పెద్ద దిక్కుగా ఢిల్లీలో పార్టీ పరంగా అవసరాలు తీర్చే నేతగా వైవీ సుబ్బారెడ్డి కనిపిస్తున్నారు అని అంటున్నారు. ఇక మీదట ఆయన మీదనే పార్టీ అధినాయకత్వం పూర్తి స్థాయిలో ఆధారపడుతుందని అంటున్నారు. పైగా జగన్ కి సొంత బాబాయ్ కావడంతో ఆయనకు అధినాయకత్వంతో డైరెక్ట్ గా కనెక్షన్ ఉంటుందని భావిస్తున్న వారు అంతా ఇపుడు వైవీ చుట్టూ తిరుగుతున్నారని అంటున్నారు. ఇటు పార్టీ నాయకులకు అటు జగన్ కి మధ్య అనుసంధానంగా వైవీ సుబ్బారెడ్డి కీలక పాత్ర లోకి మారిపోతున్నారని అంటున్నారు ఆయన ప్రాధాన్యత కూడా బాగా పెరుగుతోందని గుర్తు చేస్తున్నారు. వైసీపీలో ఒకనాడు కీలకంగా ఉన్న వారు జగన్ వద్ద సన్నిహితంగా ఉన్న వారు ఇపుడు లేరు అని అంటున్నారు. వారిలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలోకి వెళ్ళారు. అలాగే విజయసాయిరెడ్డి రాజకీయాలకే స్వస్తి పలికారు. సజ్జల రామకృష్ణారెడ్డికి మునుపటి ఆదరణ అయితే పార్టీలో లేదని అంటున్నారు. దీంతో వైసీపీలో ఇపుడు వైవీ సుబ్బారెడ్డి హవా బలంగా ఉందని అంటున్నారు. బహుశా ఆయన నంబర్ టూగా వ్యవహరించినా ఆశ్చర్యం లేదని అంటున్నారు మరి వైవీ సుబ్బారెడ్డి ఏ విధంగా నెగ్గుకుని వస్తారు అన్నది చూడాలని అంటున్నారు. రఘురామ క్రిష్ణంరాజు చెప్పినట్లుగా నంబర్ టూ అన్నది చాలా రిస్కీ జాబ్ గా వైసీపీలో మారుతోందని అంటున్నారు. సో చూడాలి మరి ఢిల్లీ బాబాయ్ ఏ విధంగా తనదైన రాజకీయం చేసి చూపిస్తారో అని వైసీపీలో అంటున్న మాట.

## పటిష్ట పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ

**ఇబ్రహీంపట్నం మూలపాడులో పెన్షన్లు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**-రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని పటిష్ట పర్యవేక్షణతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను సజావుగా చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డి. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ..మండల పరిధిలోని మూలపాడులో పర్యటించారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. శనివారం ఉదయం 6 గంటలకు పంపిణీని ప్రారంభించి, మొదటిరోజే జిల్లాలో 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు పంపిణీని పూర్తిచేసేందుకు కృషిచేయడం జరిగిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పెన్షన్ల పంపిణీని పరిశీలించిన అనంతరం పరిటాలలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని (ఎస్‌డబ్ల్యూపీసీ) కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసేలా, సామర్థ్యం మేరకు వర్మీ కంపోస్టును తయారుచేసేలా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ తీరును, డ్రెయిన్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## వాస్తవాల వెలుగులు




మది నిండా ధైర్యము
శిఖరమంత సహనము
కలిగియున్న బ్రతుకున
చేకూరును విజయము
పసి పిల్లల తత్వము
మేలిమి బంగారము
చేయదు అపకారము
దైవానికి ఇష్టము
కష్టించే తత్వము
చేయునోయ్! సాహసము
సాధించును ఫలితము
అందించు గౌరవము
హృదయమే కోమలము
భగవంతుని నిలయము
కాకూడదు కఠినము
చేయరాదు మలినము

**గద్వాల సోమన్న**
,9966414580

# పెన్షన్లు పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

**నిత్యం త్రాగునీటి పరీక్ష నిర్వహిస్తుండండి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల పెన్షన్ల పంపిణీలను సత్వరమే పూర్తి చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం 18వ డివిజన్ వాటర్ ట్యాంక్ రోడ్, రాణి గారి తోట ప్రాంతాల్లో పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు స్వయంగా తామే ఆధార్ కార్డు , రియల్ టైం బెనిఫిషరీ ఐడెంటిఫికేషన్ సిస్టం యాప్ లో పరిశీలించి పెన్షన్ నగదు అందజేశారు. వారితో మాట్లాడి ప్రతి నెల సరైన సమయానికి పెన్షన్ అందుతుందా లేదా, ఎంత పెన్షన్ అందుతుంది వంటి విషయాలపై ఆరా తీశారు. తదుపరి ఇంజనీరింగ్ సిబ్బంది వారు చేస్తున్న త్రాగునీటి పరీక్షను పరిశీలించారు, అందులో ఉన్న క్లోరిన్ శాతంని పరిశీలించి, ప్రతిరోజు జరుగుతున్న త్రాగునీటి పరీక్షను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు నిత్యం పరిశుభ్రమైన త్రాగునీరుని అందజేసేలా చూసుకోవాలన్నారు. అధికారుల పర్యటనలో ఎప్పటికప్పుడు డ్రైన్ క్రాసింగ్ ని పరిశీలిస్తూ ఉండాలన్నారు. తదుపరి రాణి గారి తోటలోని అన్న క్యాంటీన్ ను పరిశీలించి, కిచెన్ శుభ్రత ఆహార నాణ్యత మరుగుదొడ్ల నిర్వహణ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మేరీమాత ఉత్సవాల ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

**సిబ్బందికి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**






**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల (ఫిబ్రవరి) 9, 10, 11వ తేదీల్లో జరిగే గుణదల మేరీ మాత ఉత్సవాలలో విజయవాడ నగరపాలక సంస్థ వారు చేసే ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా బెత్లెహేమ్ నగర్, ఏలూరు రోడ్ ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని. ఉత్సవాలకు వచ్చే మేరీ మత భక్తులకు విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే త్రాగునీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ నిత్యం పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెహికల్ డిపో యేసు పాదం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలో దోపిడీ దొంగల భరతం పట్టిన పోలీసులు

**● అంతరాష్ట్ర దొంగల ముఠా గుట్టు రట్టు చేసిన పోలీసులు ● అత్యాచారం, హత్య మిస్టరీ ఛేదించి ఔరా అనిపించిన పోలీసులు ● ఇలాంటి వార్తలు రాయడానికి విలేకరులు కావాలి ● నగర పోలీసు కమిషనర్ గారూ సురక్షా కమిటీ లకు విలేకరులపై నిషేధమా**

**(యేమినేని వెంకట రమణ)**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సురక్షా కమిటీ లక్ష్యం నెరవేరాలంటే అన్నివర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఏర్పాటు చేసిన సురక్షా కమిటీ ఏర్పాటు చేసిన వారు ఏ అర్హతను ప్రామాణికంగా తీసుకున్నారో....స్థానికంగా కమిటీ ఏర్పాటు చేసిన సంబంధిత పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పూర్తి స్థాయిలో వివరణ ఇవ్వగలరా.....?సమాజ హితవు కోరి సంఘ వ్యతిరేక శక్తుల పీచమనచడానికి ఈ సురక్షా కమిటీ వేదిక కానుందనేది అందరూ ఆమోదించదగ్గ అంశమే... అలాగే మంచి చెడూ పోలీసులను అప్రమత్తంగా ఉంచడానికి ఈ కమిటీ ఏర్పాటు నూరుశాతం సత్ఫలితాలు ఇస్తోంది. అన్ని రంగాల్లో నుండి ఒక్కొక్కరిని ఈ కమిటీ సభ్యులగా తీసుకొన్నారు. అభినందనేయమే.... అయ్యా నగర పోలీసు కమిషనర్ గారూ నిద్ర లేసింది మొదలు మీరు ఎక్కడెక్కడ ఏ ఏ ఘనకార్యక్రమాలు చేపట్టింది ప్రజల దృష్టికి తీసుకెళ్లేది విలేకరులే.. ప్రభుత్వ అధికారులు,విలేకరులు జోడెడ్ల లాగా సమాజ హితవు కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.... ఎంతో బాధ్యతగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నా... కోట్లాది రూపాయల విలువైన మత్తు మందుల అక్రమ రవాణా గుట్టు రట్టు చేసి నిందితులను అరెస్టు చేసినప్పుడు ఆ సెన్సేషనల్ వార్తను ప్రజల దృష్టికి తీసుకెళ్ళాలంటే విలేకరులు కావాలి. అత్యాచారం, హత్య, దోపిడీ దొంగలు బీభత్సం, హేరాయిన్,చరస్, గంజాయి స్మగ్లింగ్ తదితర నేరగాళ్లను మీ పోలీసులు ప్రాణాలకు తెగించి స్వాధీనం చేసుకున్న అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్ళి శబాష్ పోలీసులూ... అనిపించేలా అక్షరాలు కూర్పుతో ప్రేక్షకులను, పాఠకులకు ఆకట్టుకునేలా విధులు నిర్వహిస్తున్న విలేకరులు మీ దృష్టిలో లేకపోవడం వింతగా ఉందనే చెప్పాలి. అన్ని సందర్భాల్లో మీ కష్టాల్లో పాలు పంచుకొంటూ మీ మీ తెగువ, సాహసాలు, తెగింపు కళ్ళకు కట్టినట్లు చూపించే మా విలేకరులు మీ కంట్లో పడలేదంటే మలో ఏ లోపం ఉందో అర్థం కావట్లేదు. సి పి గారూ సమాజ హితవు కోసం ఏర్పాటు చేసిన సురక్షా కమిటీ లో మా వాళ్ళకు స్థానం లేకపోవడం మీరు మా పట్ల చూపిన ఈ చిన్న చూపు వల్ల మలో ఏదైనా లోపాలు ఉన్నాయా.... అవి మేము సరిచేసుకోలేనంత హీన స్థితిలో ఉన్నాయా...చెబితేనే గా మాకు తెలిచేది. పోలీసులు స్టేషన్లు పరిధిలో వున్న విలేకరులకు స్థానిక సామాజిక స్థితిగతులపై అవగాహన వుంటుందనే విషయాన్ని మీ సిబ్బంది గాని మీరు గాని పరిగణలోకి తీసుకుంటే బాగుంటుంది. ఈ సురక్షా కమిటీ లో మీరంతా మా విలేకరులను ఎందుకు తీసుకోలేదో .ఆంతర్యం ఏదైనా గాని మేమంతా...మీరు మాకు మాకిచ్చిన అవమాన పత్రంగా భావిస్తున్నాము. గతంలో కూడా మైత్రి సంఘాలు ఏర్పాటు చేసినప్పుడు కూడా ఆ సంఘాల్లో విలేకరులకు స్థానం లేకుండా మమ్మల్ని అవమానించారు.పోనీ మేము లేకుండా ఆ మైత్రి సంఘాలు సాధించిన ఘనమైన చరిత్ర ఏదైనా ఉందేమో మీ పోలీసుల రికార్డులు తిరగేయండి. సి పి గారూ సమాజంలో భాగస్వామ్యంగా మేము పడుతున్న ఇబ్బందులు గాని కష్టాలు మించి చెప్పుకోదగ్గ చరిత్ర ఉన్న వారినే మీరు సురక్షా కమిటీ లో సభ్యులు గా చేర్చుకొంటే మేము ఏమి మాట్లాడం.

# సియం ట్యాంక్ వద్ద నీటి విడుదలను పరిశీలించిన ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు

**జగ్గయ్యపేట ఎమ్మెల్యే తాయయ్య ని కలిసిన నీటి సంఘాల ప్రతినిధులు**



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 1 (వార్తప్రభ)**తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెరువు మాదారం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ జోన్ 2 పరిధిలోని 16 మరియు 17 డివిఆర్ బ్రాంచ్ కెనాల్ కు నీటి విడుదలను పరిశీలించిన నాగార్జునసాగర్ లాల్ బహుదూర్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు నందిగామ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖరరావు జగ్గయ్యపేట డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఏలూరు గోపాలరావు, వైస్ చైర్మన్ మన్నే నారాయణరావు నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు జగ్గయ్యపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ రాథోడ్ జగ్గయ్యపేట సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు జగ్గయ్యపేట అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాల్ నాయక్ మరియు తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతానికి రావలసిన సాగర్ జలాలను సకాలంలో విడుదల చేసి రైతులను అనుకోవాలని తెలంగాణ ప్రాంత ఎన్ఎస్పీ అధికారులను కోరడం జరిగింది. దీనిపై తెలంగాణా ప్రాంతానికి చెందిన చెర్వుమాధారం ట్యాంక్ పర్యవేక్షణ అధికారి నరేష్ సానుకూలంగా స్పందించారు. రాబోయే వారం రోజులు పాటు నిరంతరాయంగా సీఎం ట్యాంక్ నుండి నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు . ఆంధ్ర ప్రాంతంలోని రైతులు కూడా వారుబంధి పద్ధతిలో దిగవ రైతులకు సాగు నీరందించడానికి సహకరించాలని వారు కోరారు వారుబందీ పద్ధతిని సక్రమంగా అమలు చేసేందుకు తగూ చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. అనంతరం నీటి సంఘాల ప్రతినిధులతో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ని కలసి నీటి విడుదలపై సమగ్ర సమాచారాన్ని అందించారు. అదేవిధంగా చెరువు మాదారం చెరువు నుండి తెలంగాణ ప్రాంతంలో జీరో నుండి ఒకటిన్నర కిలోమీటర్ వరకు కాలువకు లైనింగ్ దెబ్బతినడం జరిగిందని తక్షణమే తెలంగాణ అధికారులతో చర్చించి మరమ్మతులకు తగిన చర్యలుతీసుకోవాలని ఎమ్మెల్యే తాతయ్య కి సూచించారు.

## కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి విక్రేతలారా తస్మాత్ జాగ్రత్త

**సమస్యాత్మక ప్రాంతాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో శాంతిభద్రతల పర్య వేక్షణ లో భాగంగా పోలీసు కమిషనర్ ఆదేశాలు మేరకు విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలోని వన్ టౌన్, భవానిపురం, కొత్తపేట, ఇబ్రహీంపట్నం, పోలీసు స్టేషన్లు సి సి కెమెరాలు ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా కొత్తపేట సి ఐ కొండలరావు పర్యవేక్షణ లో సి సి కెమెరాల ఏర్పాటు పనులు చేపట్టారు. ఎక్కడైతే గంజాయి స్మగ్లింగ్, లేదా బ్లేడ్ బ్యాచ్ అరాచకాలు నియంత్రణ చర్యలు చేపట్టాలో అలాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో ముందుగా ఈ సి సి కెమెరాలు ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. కొండప్రాంతంలో భీమనవారిపేట, టి ఎమ్ హెచ్ స్కూల్, నాగమ్మసత్రం,చిట్టినగర్ సొరంగం,పాత రాజ రాజేశ్వరి పేట,తదితర ప్రాంతాల్లో అప్పటికే సుమారు 30 సి సి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇంకో 70 కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

## జాన్ పహాడ్ దర్గాలో జాన్ పాక్ షహిద్ లను దర్శించుకున్న హాజీ గౌస్ కుటుంబ సభ్యులు



**కనిగిరి ఫిబ్రవరి 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజక వర్గం పామూరు పట్టణ టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్ శ్రీమతి గుల్జార్ దంపతులు తెలంగాణలో ప్రసిద్ధి చెందిన జాన్ పహాడ్ లోని హజ్రత్ సయ్యద్ మొహినుద్దీన్ షహిద్, హజ్రత్ సయ్యద్ జాన్ పాక్ షహిద్ ల దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కుబడి తీర్చుకున్నారు. దర్గా ముజావర్లు ఖురాన్ కల్మాలతో ఆశీర్వచనాలు అందజేశారు. జాన్ పహాడ్ దర్గా మొక్కుకున్న కోరికలను తీర్చే దర్గాగా పేరొందిన దర్గా అని, జాన్ పహాడ్ దర్గా దర్శనం అన్ని శుభాలకు సంకేతం అని, ఇక్కడ కందోరి చేసినవారికి ధన లాభాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకం అని హాజీ గౌస్ తెలిపారు.షేక్ హజరత్, చాంద్ బేగం, సైఫ్, జాస్మిన్, షేక్ రహిమాన్, జరీనా, షేక్ ఖాదర్ మొహిద్దిన్, గులాబ్, మొహమ్మద్ సమియాన్ జాన్ పహాడ్ దర్గాలో దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## చిట్టూరి భార్గవ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 1 (వార్తప్రభ)**ఉన్నత విద్య కోసం ఐర్లాండ్ దేశం వెళ్లి దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైన జగ్గయ్యపేట మండలం, గండ్రాయి గ్రామానికి చెందిన చిట్టూరి భార్గవ్ కుటుంబ సభ్యులను జగ్గయ్యపేట పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).

## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో గుంటుపల్లి సెంటెన్స్ విద్యార్థికి తృతీయ బహుమతి



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 01(వార్తా ప్రభ ప్రతినిధి):**- వడ్లమూడి బ్రదర్స్ చారిటబుల్ ట్రస్ట్ గొల్లపూడి ఆధ్వర్యంలో గొల్లపూడి ఎస్ పి ఎన్ ఆర్ సి ప్రభుత్వ హైస్కూల్ లో రాష్ట్ర రచన పోటీలు మేధా-2025 నిర్వహించారు. ఈ పోటీలలో గుంటుపల్లి సెయింట్ ఆన్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని మోగులూరీ శ్రేష్ట ప్రతిభా కనబరిచి రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి గెలుపొందింది.ఈ పోటీలకు ఆల్ ఇండియా రేడియో విశ్రాంత డైరెక్టర్ ముంజులూరి కృష్ణకుమారి,సాహితీ విమర్శకులు బాలాంతరపు ప్రసూన,న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. వడ్లమూడి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి విద్యావంతుల అవ్వాలని,సమాజంలో కొరకు ఉపయోగపడేలా జరగాలని,క్విజ్, వ్యాసరచన,కథల పోటీలలో పాల్గొని అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటాలని సూచించారు.గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్,మెమెంటో, నగదు బహుమతి అందజేశారు. తమ పాఠశాల తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించిన శ్రేష్టను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ ఫేమీనా,ప్రిన్సిపల్ సిస్టర్ రోజ్ లీ, సిస్టర్ షర్లి, ఇతర సిబ్బంది అభినందించారు.

## సమగ్ర శిక్ష అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**రాప్తాడు: ఫిబ్రవరి 01(వార్తా ప్రభ ప్రతినిధి):**సమగ్ర శిక్షను అధ్వాన్నంగా మార్చారని గత ప్రభుత్వంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె సమగ్ర శిక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష విభాగంలో ఉన్న పాఠశాలల్లో జరుగుతున్న పనులు, మౌళిక వసతులు, సిబ్బంది కొరత వంటి అంశాల గురించి సమీక్ష జరిపారు.

# బి సి నమ్మి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయ బి సి సంక్షేమ సంఘంలో 200 మంది చేరిక

● బి సి లు అందరూ విద్యా,ఆర్థిక, రాజకీయ రంగాల్లో చైతన్య వంతులు కావాలి ● పలువురు బి సి సంక్షేమ సంఘం నాయకులు పిలుపు

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మిల్క్ ప్రాజెక్ట్ ఎదురుగా ఉన్న వాల్మీకి కళ్యాణ మండపంలో శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 200 మంది సంఘం సభ్యత్వం తీసుకొన్నారు. ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు, రాష్ట్ర ఇంచార్జ్ మహిళా అధ్యక్షురాలు యలగాల నూకాలమ్మ సమక్షంలో సుమారు 200 మంది బీసీ సంఘం లో జాయిన్ అయ్యారు. వారందరికీ వారిద్దరూ బీసీ కండవాన్ని వేసి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వై నాగేశ్వరరావు మాట్లాడుతూ.జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గత నాలుగు దశాబ్దాలుగా పైబడి బీసీల హక్కుల కోసం



ఎన్నో పోరాటాల ఫలితంగా కొన్ని జీవోలు సాధించుకున్నప్పటికీ. దేశ జనాభాలో 56% ఉన్న బీసీలకు అన్ని రంగాలలో జనాభా దామాషా ప్రకారం మన వాటా మనకి అందడం లేదు అందుకని బీసీలు అందరూ ఉద్యమించి మన హక్కులు సాధించుకోవడం కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ఇన్చార్జ్ యలగాల నుకాలమ్మ మాట్లాడుతూ బీసీలందరూ విద్యా, ఆర్థిక,రాజకీయ, చైతన్యవంతులు అయినప్పుడే. సమాజంలో వారికి గౌరవం లభిస్తుందని అంతిమంగా బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పట్నాల హరిబాబు. నగర అధ్యక్షులు కనిశట్టి లక్ష్మణరావు, నగరాల సాధికార సమితి నాయకులు మరుపిళ్ల తిరుమలేష్, బీసీ నాయి బ్రాహ్మణ నాయకులు నవిరి మహేష్, రజక సామాజిక వర్గం నాయకులు కంబాల దుర్గారావు, బొందిలి సామాజిక వర్గం, నాయకులు రామ్ తిలక్ సింగ్,విశ్వబ్రాహ్మణ నాయకులు. లక్కోజు మోహన్ రావు, శాలివాహన నాయకులు కానుళ్ల చంద్రశేఖరు, వివిధ హోదాలో ఉన్న బీసీ నాయకులు కిలాడి కామేష్, వీర్ల వాసు, చిట్ల నాగబాబు, యాట్ల ప్రసాదు, కిషోర్, తో పాటు వివిధ బీసీ కుల నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక బడ్జెట్ అమోఘం

**తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్**




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2025-2026 సంవత్సరానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన విధానం ఆమోఘ మని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ...ఈ సారి బడ్జెట్‌లో రైతుల కోసం వ్యవసాయంలో, మధ్యతరగతి పారిశ్రామికులకు ఎం.ఎస్ ఎం.ఈ లు మరియు మధ్యతరగతి ఉద్యోగస్తులకు పెద్దపీట వేశారని, ముఖ్యంగా ఆదాయపు పన్ను పరిమితి పెంపుతో ఉద్యోగస్తులకు ఊరటనిచ్చారని అన్నారు. ఈ బడ్జెట్ ప్రధాన అంశాలలో క్లీన్?టెక్ మిషన్, సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహం, నేషనల్ మానుఫ్యాక్చరింగ్ మిషన్ ద్వారా పరిశ్రమలకు మద్దతునిచ్చారని అన్నారు.యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు ద్వారా పట్టణ పేదల కోసం రూ.30 వేల పరిమితితో క్రెడిట్ కార్డులు అందజెస్తారన్నారు. వైద్యరంగంలో వచ్చే ఐదేళ్లలో 75 వేల కొత్త మెడికల్ సీట్లు, అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటుచేస్తారని అన్నారు.రైతులకు మద్దతుగా పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం, కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంపు చేసారని అన్నారు. మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఆదాయపు పన్ను పరిమితి రూ.12లక్షలకు పెంచారని అన్నారు.ఎం.ఎస్.ఎం.ఇ రుణాల పెంపు, స్టార్టప్‌లకు మద్దతు, గిగ్ వర్కర్లకు హెల్త్ కార్డులు అందజేస్తారని అన్నారు.ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం అనేక రంగాలకు ప్రోత్సాహం అందించడమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజల సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రణాళికలు రూపొందించిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతూ ఇచ్చినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి నాయకులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, ఐటి రంగాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నటువంటి యువనాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి రాష్ట్ర ప్రజలకు బేగ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఇకనుంచి ఇంద్రకీలాద్రి పై భక్తులకు మెరుగైన త్రాగునీటి వసతులు పెంపు




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దర్శనార్థం ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకొనడం జరుగు చున్నది. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం కల్పిస్తున్న మౌలిక వసతులలో త్రాగు నీటి వసతి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమనే ఉద్దేశ్యం తో ఆలయం నందు భక్తుల కొరకు కల్పిస్తున్న మౌలిక వసతుల మెరుగుదల పై ప్రత్యేక దృష్టి సారించిన ఆలయ ఈవో కే. రామచంద్ర మోహన్ భక్తులు తిరుగు ప్రదేశములు అనగా కొండ క్రింద మరియు కొండ పైన, క్యూ లైన్ లు, ప్రసాదం కౌంటర్ పరిసరాలు తదితర ఆలయ పరిసరాల్లో క్షేత్ర స్థాయిలో స్వయముగా పరిశీలించారు.మౌలిక వసతుల పెంపునకు సంబంధిత ఇంజినీరింగ్ మరియు శానిటేషన్ అధికారులకు తగిన ఆదేశాలివ్వగా ఇంజినీరింగ్(వాటర్ సెక్షన్) అధికారులు వాటిపై సంబంధిత చర్యలు తీసుకొని, అమలు పరిచారు.దీనిలో భాగముగా కొండ పైన, క్రింద ఆలయ పరిసరములు, క్యూ లైన్ లు, ప్రసాదం కౌంటర్ల వద్ద మరియు ఇతర పరిసరములలో గతములో దేవస్థానం వారు నీటి ట్యాంకులు, డ్రమ్ములు ఏర్పాటు చేసి ప్రతి రోజు వాటిని నింపేవారు. ఈ సందర్భంగా ట్యాంకు/డ్రమ్ములు ఖాళీ అయితే వాటిని గుర్తించి, తిరిగి నింపుటకు ఎక్కువ సమయం పట్టేది. మరియు సదరు పరిసరములలో శానిటేషన్ సమస్య కూడా ఉత్పన్నమయి భక్తులు అసంతృప్తికి గురి కావుటను గమనించిన ఆలయ ప్రస్తుత ఈవో ఆలయ పరిసరములలో పై తెలిపిన ప్రదేశములన్నింటిలోను, రానున్న




వేసవిని కూడా దృష్టిలో ఉంచుకొని, అదనముగా 15 పాయింట్లలో శుద్ధి చేయబడిన మంచి నీటిని సెంట్రలైజ్డ్ ట్యాంకు నుండి పైపు లైన్ ద్వారా అన్ని క్యూ లైన్ లు మరియు ఇతర ప్రదేశములలో ఏర్పాటు చేసిన సింక్ ల వద్దకు నీటి సరఫరా ఏర్పాటు చేయించారు.వృధా అయ్యే నీటి ద్వారా శానిటేషన్ సమస్య రాకుండా ప్రత్యేక పైపు ద్వారా డ్రైనేజికి అనుసంధానం చేశారు. భక్తులకు శుభ్రమైన, నిరంతరాయముగా 24X7 అందుబాటులో ఉండేవిధముగా త్రాగు నీటి వసతిని భక్తుల సౌకర్యార్థం మెరుగుపరుచుటకు శాశ్వత చర్యలు తీసుకొన్నామని ఆలయ ఈవో కే. రామచంద్ర మోహన్ తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ దేశ,రాష్ట్ర ప్రజలను నిరాశపరిచింది

**-వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర బడ్జెట్ దేశ రాష్ట్ర ప్రజలను పూర్తిగా నిరాశను మిగిల్చిందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ లేదని.. ఏపీకి మరోసారి మొండిచేయే మిగిలిందని అభిప్రాయపడ్డారు. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు బడ్జెట్‌లో కొంతమేర కేటాయింపులు చేసినప్పటికీ.. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు చేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. ఎన్నికలు ఉన్న బీహార్ లాంటి రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, మిగతా రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. ఎన్డీఏలో తెలుగుదేశం, జనతాదళ్ (యునైటెడ్) కీలకంగా వ్యవహరిస్తుండగా.. ప్రాజెక్టులు, బడ్జెట్ కేటాయింపులను రాబట్టుకోవడంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ సక్సెస్ అయ్యారని మల్లాది విష్ణు అన్నారు. కానీ ఈ విషయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూర్తిగా విఫలమవడంతో.. రాష్ట్రానికి మొండిచెయ్యే మిగిలిందన్నారు. ఎన్డీయేలో భాగస్వామ్యులై ఉంటూ రాష్ట్రానికి నిధులు రప్పించడంలో అటు చంద్రబాబు, ఇటు పవన్ కళ్యాణ్ వైఫల్యం చెందారని మల్లాది విష్ణు విమర్శించారు. ఏపీ అభివృద్ధికి కావలసిన నిధులపైనా కేంద్ర ఆర్థిక మంత్రి కనీసం ఎలాంటి హామీ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా ప్రత్యేక హోదా ఊసే లేదని.. విభజన హామీల ప్రస్తావన లేకపోవడం రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చిందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని మల్లాది విష్ణు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జువెనైల్స్ కు చిత్రలేఖనం శిక్షణా తరగతులు

**సుజనా ఫౌండేషన్ చొరవతో నైపుణ్యాభివృద్ధి..**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాలతో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాధరపురంలోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో చిత్రలేఖనం శిక్షణా తరగతులను శనివారం ప్రారంభించారు.ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, సుజనా ఫౌండేషన్ సభ్యులు పాల్గొని చిత్రలేఖనం తరగతులను ప్రారంభించారు.తెలిసి తెలియక చేసిన తప్పులకు జువైనల్ హోమ్ లో ఉన్న చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సుజనా ఫౌండేషన్ ద్వారా చిత్రలేఖనంలో శిక్షణనివ్వడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.గతంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి జువైనల్ హోంను పరిశీలించారు. సుజనా ఫౌండేషన్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు..సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ హోమ్ లోని బాలురకు వాలీబాల్, క్యారమ్స్, చెస్ వంటి ఆటలలో ప్రోత్సహిస్తున్నామన్నారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం తరగతులను కూడ ప్రారంభించడం ద్వారా చిన్నారులలో మనోవికాసం కలుగుతుందని తెలిపారు.చిత్రలేఖనం శిక్షణ అనంతరం ప్రత్యేక పోటీలను నిర్వహించి వారికి సర్టిఫికెట్స్ ను అందజేస్తామని తెలిపారు. సుజనా చౌదరి ఆదేశాల మేరకు సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలురకు చిత్రలేఖనం తరగతులను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.. వారిలో నైపుణ్య శిక్షణను మెరుగుపరచడం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను








పెంపొందించవచ్చని తెలిపారు. ఇన్ టేక్ ప్రొబెషన్ ఆఫీసర్ హాసన్ అలిబేగ్ , ఎన్డీయే కూటమి నేతలు సముద్రాల ప్రసాద్, కోగంటి రామారావు, వేంపలి గౌరీ శంకర్, భాను, డ్రాయింగ్ టీచర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు నెల్లలో రెండు లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలలో 2 లక్షల కోట్లు పెట్టుబడులు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,విశాఖ జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు.గత ఐదు ఏళ్లలో వైసీపీ ఎం సాధించిందని ప్రశ్నించారు.ప్రజ లు ఇచ్చిన అవకాశాన్ని వైసీపీ దోచు కువడానికి ఉపయోగించిందని, జగ న్ పాలన నచ్చక 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కే సారని, వైసీపీ పాలన వలన ఏపీ అభివృద్ధి 15 సంవత్సరాలు వెనక్కి వెళ్ళి పోయిందని,గత వైసీపీ పెట్టిన 22 వేలు కోట్లు బకాయిలను కూట మి ప్రభుత్వం చెల్లించిందని అన్నా రు. వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందని,లిక్కర్ , ఇసుక లో జగన్ అండ్ కో పెద్ద మొత్తంలో దోచుకున్నారని, జగన్మోహన్ రెడ్డి ఇంట్లో పబ్జి అడుకొని రాష్ట్రాన్ని పరిపాలించారని

## పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం

**నిమ్రా ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు**



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**-నిమ్రా ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డిఏవి పాఠశాల మరియు మూలపాడు జడ్పీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.నిమ్రా దంత వైద్య కళాశాల డాక్టర్ సురేష్ బృందము సౌజన్యంతో నిమ్రా ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు పలు దంత పరీక్షలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు విద్యార్థులు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంక్ రుణాల్లో వర్గీకరణ అవసరం

**గుంటూరు, ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బ్యాంక్ రుణాల్లో వర్గీకరణ అవసరమని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ చెప్పారు. గుంటూరులో మాట్లాడుతూ ... ఉద్యోగాల కోసం ఎస్సి వర్గీకరణ కాకుండా దళితులు, బిసిలు, ఆదివాసీలు వ్యాపారాల్లో రాణించేందుకు బ్యాంకులు సహకరించ డం లేదన్నారు. అగ్ర కులాలకు చెందిన వారికి రుణాలు ఇస్తున్నా రని, చెల్లించక పోయినా మాఫీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు జడ్జీల పోస్టుల్లో వర్గీకరణ కావాలన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వర్గీకరణ, సామాజిక న్యాయం జరగాలని కోరారు. 33 మంది సుప్రీం కోర్టు జడ్జీలుంటే, ఒకే సామాజిక తరగతి వారు 20 మంది సుప్రీంకోర్టు జడ్జీలుగా ఉన్నారన్నారు. అమరావతి కోర్టులో ఎంత మంది ఎస్సి, ఎస్టి, ఒబిసి జడ్జీలున్నారని ప్రశ్నించారు. సిఆర్డిఎ కాంట్రాక్ట్ పనుల్లో ఎంతమందికి ఎస్సి, ఎస్టి, ఒబిసిలకు ఇచ్చారు? ఇక్కడ వర్గీకరణ కావాలన్నారు.

## వార్డులో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 1 (వార్తప్రభ)**పట్టణంలో 31 వ వార్డు శాంతినగర్, విష్ణుప్రియ నగర్ లో స్థానిక తెదేపా నేతలతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు సిసి రోడ్లు, డ్రైన్లు, కరెంటు లో వోల్టేజ్ సమస్య, పెన్షన్లు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక సమస్యలు తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాద్, కానూరి కిషోర్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, గింజుపల్లి వెంకట్రావు, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, నకిరకంటి వెంకట్, సూర్యదేవర రాంప్రసాద్,మాలెంపాటి సురేష్, గుత్తా సురేష్,కళ్యాణం సూర్యప్రకాష్, కనపర్తి సత్యనారాయణ ప్రసాద్, రావూరి శ్రీను, గద్దె నాని, కసుకుర్తి రాజేష్, గింజుపల్లి కృష్ణ, దువ్వల రామకృష్ణ, వేదులాపురి సైదా, పూసల పుల్లారావు, జెట్టి సైదులు, మల్లెల వేణుగోపాలరావు, గుత్తికొండ శ్రీనివాసరావు, మల్లెల కొండయ్య, కాట్ర భాస్కరరావు, నిక్కాతె సంజయ్, దొంతిరెడ్డి కిరణ్మయి, దోనేపూడి అనురాధ, మచ్చ వాసు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక బ్యాంకులో 2.5 కేజీలు బంగారం మాయం

**లబో దిభో మంటున్న కస్టమర్**




**మచిలిపట్నం ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం కర్ణాటక బ్యాంక్ లో రెండు 2.5 కేజీల బంగారం మాయం చేసిన బ్యాంక్ సిబ్బంది. బంగారం విలువ అప్పట్లో పోటీ అరవై లక్షలు ఇప్పటి విలువ దాదాపు రెండున్నర కోట్లు ఉంటుందని అంచనా కర్ణాటక బ్యాంక్ కస్టమర్లు లబోదిబోమంటున్నారు. సేకరించిన వివరాలు ప్రకారం మచిలీపట్నం రాజా గారి సెంటర్లో ఉన్న కర్ణాటక బ్యాంకు లో అసిస్టెంట్ మేనేజర్ గా విజయవాడకు చెందిన సోమశేఖర్ అనే వ్యక్తి విలాసాలకు అలవాటు పడ్డాడు. క్రికెట్ బెట్టింగ్ , ఇతర జూదాలకు అలవాటు పడి బ్యాంకులో ఉన్న బంగారాన్ని దోచుకున్నాడు. ఎవరికి అనుమానం రాకుండా బ్యాంకులో కుదవ పెట్టిన కస్టమర్ల బంగారాన్ని రోజుకు కొంత చొప్పున మాయం చేస్తూ రెండున్నర కేజీలు బంగారాన్ని దోచుకున్నాడు.ఈ బంగారం విలువ అప్పట్లో (కుదరపెట్టిన సమయం నాటికి) కోటి 60 లక్షల విలువ ఉందని, ప్రస్తుత విలువ దాదాపు రెండున్నర కోట్లు పై మాటలని బ్యాంక్ కస్టమర్లు వాపోతున్నారు. ఈ బంగారం ను ఎవరికంట పడకుండా దొంగిలించి జల్సాలు చేస్తున్నాడు. ఎంత గొప్పోడైన ఏదో ఒక రోజు దొరకక తప్పలేదు. ప్రతి సంవత్సరం బంగారం కుదవ పై ఆడిట్ జరుగుతుంది అలానే వారు క్రితం జరిగిన ఆడిట్లో అతగాడి బండారం మొత్తం బయటపడింది. బంగారం ఆడిట్ కు వచ్చిన బ్యాంక్ అధికారులు ఆడిట్లో రెండున్నర కేజీలు బంగారం షార్టేజ్ వచ్చిందని తెలియడంతో ఉన్నతాధికారులకి సమాచారం అందించారు. దీనికి కారకులైన అసిస్టెంట్ మేనేజర్ ను సస్పెండ్ చేశారు బ్యాంకులో ఇంతటి వ్యవహారం జరుగుతున్న మేనేజర్ ప్రతిరోజూ ఆడిట్ చేయలేదని అతనిపై కూడా వేటు వేశారు బ్యాంక్ ఉన్నతాధికారులు. బ్యాంకు సిబ్బంది తన చేతివాటంతో దాదాపు రెండున్నర కోట్లు విలువ చేసే బంగారాన్ని మాయం చేయడంపై బ్యాంక్ ఉన్నతాధికారులు విచారణ కమిటీ నియమించి పూర్తి విచారణ చేస్తున్నారు. బ్యాంకు కస్టమర్ల బంగారం మాయం నిజమేనని గ్రహించిన కర్ణాటక బ్యాంక్ ఉన్నత అధికారులు ఆర్ పేట పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ మేనేజర్ పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పోలీస్ సిబ్బంది విచారణ చేసి కేసు నమోదు చేశారు.

## సీజ్ ద థియేటర్స్ అన్న ఆర్డిఓ మాధవి



**విస్సన్నపేట ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా సినిమాలు ప్రదర్శిస్తున్న థియేటర్లను సీజ్ చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. థియేటర్ లైసెన్స్ అడగగ ఎమ్మెల్యే థియేటర్ అని మేనేజర్ చెప్పడంతో ఎమ్మెల్యే అయినా లైసెన్స్ ఉండాల్సిందే అని ఆమె అన్నారు. అగ్గిమాపక జాగ్రత్తలు ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఒక థియేటర్ నందు అధిక ధరలకు అమ్మకాలు జరుపుటని ఆమె గుర్తించారు. నిబంధనలకు సిద్ధంగా థియేటర్లు ఉండటం తో సీజ్ దదియేటర్స్ అని అని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారుల

## వికలాంగులకు కమ్యూనిటీ హాల్ మంజూరు

**కళ్యాణదుర్గం: ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగుల కోసం కమ్యూనిటీ భవనమును మంజూరు చేయాలని వికలాంగుల సంఘం నాయకులు శనివారం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా వేదికలో వికలాంగులు ఎమ్మెల్యేను కలుసుకుని తమ సమస్యలను వివరించారు.

# ఘనంగా జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియంను జిజ్ఞాస - 2025




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లోకళాశాలలో (1 ఫిబ్రవరి, 2025న) శనివారం కళాశాల వారు జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం జిజ్ఞాస–2025 పేరుతో విద్యార్థులకు బ్లాక్ బాక్స్, టెక్ ప్రింట్, ప్రాజెక్ట్ ఎక్స్పో, క్విజ్ మానియా, ఇన్స్టా రీల్స్, పోస్టర్ ప్రెజెంటేషన్,టెక్ అన్వేషణ అనే అంశాలలో కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి 1063 విద్యార్థులుపాల్గొన్నారు. ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ డాక్టర్ చిత్త అమర్ సుధీర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ ఆధునీకరణచెందుతున్న ఎలక్ట్రానిక్, కంప్యూటర్ వంటి సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా నిలవాలంటే మరింత కృషి, పట్టుదలతోపాటు ఉన్న అవకాశాలను అంది పుచ్చుకోవాలని, ఉజ్వల భవిష్యత్తుకై కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన ల్యాబ్‌లను, ఇన్నోవేషన్ సెంటర్లను, డిజిటల్ లైబ్రరీ లాంటి అన్ని వనరులను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనిహితవు చేశారు.కళాశాల వైస్ ప్రెసిడెంట్ పి. సురేంద్ర కుమార్ , గ్రంధి సందీప్ , మాట్లాడుతూ ఇలాంటి టెక్నికల్ ఫెస్ట్‌లు, వర్క్ షాప్ లు, ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులకు మరింత మేలు కలుగుతుందని ప్రతి అంశంలోనూ విద్యార్థులుముందుండాలని కోరారు.జిజ్ఞాస 2025 పోటీలలో భాగంగా వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి వివిధ పోటీలలో 1063 విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారని, వారికి అన్ని వసతులు సమకూర్చి ఎంతో దిగ్విజయంగా నిర్వహించామని జిజ్ఞాస కన్వీనర్‌సి.ఎస్.ఈ విభాగాధిపతి డాక్టర్ డి. దుర్గా ప్రసాద్ తెలియచేశారు.ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి 1లక్ష 50 వేల నగదు బహుమతులను అందచేశారని, ఈ కార్యక్రమానికిముఖ్య పోషకులుగా కళాశాల ప్రెసిడెంట్ చలవాది మల్లికార్జునరావు , జి. పవన్ కుమార్, (జాయింట్ సెక్రటరీ),కో–కన్వీనర్గా డి గౌతమి (ఈ.సి ఈ వ్యవహరించారని, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడంలో కళాశాల యాజమాన్యంఎల్లవేళలా పూర్తి సహకారాలు అందిస్తుందని జిజ్ఞాస –2025లో పోషకులుగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఎస్. శరవణ కుమార్ తెలియచేశారు.ఈ కార్యక్రమాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ కె. సురేష్ బాబు , వైస్ ప్రిన్సిపాల్అకాడెమిక్స్ డాక్టర్ ఎ. పతంజలి శాస్త్రి , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎస్. మణికంఠ , డాక్టర్ ఎ.శ్రీనివాసరావు , (ఐ.క్యూ. ఎ.సి), వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




# దోపిడిని అరికట్టండి.

## చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించండి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి1 (వార్తప్రభ):**పాపిరెడ్డి నగర్ లో ఫిబ్రవరి 7, శుక్రవారం జరుగబోయే సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ ఒకటి (1) పులి గుర్తుపై ఓటు వేయాలని ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమములో భాగంగా పాపిరెడ్డి నగర్ కు చెందిన అన్ని పార్టీలకు సంబంధించిన నేతలు మహా కూటమిగా ఏర్పడి గత మాజీ అధ్యక్షుడు గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ పై దాదాపుగా 30 లక్షలకు పైగా డబ్బులు వసూళ్లు చేసి సొసైటీ లో ఒక్క రూపాయి కూడా లేకుండా దోపిడి జరిగిందని,ఇలాంటి వ్యక్తి దోపిడీని ఆపాలంటే మాజీ అధ్యక్షుడిని మరో సారి గెలవకుండా వొడకొట్టడం ఒక్కటే మార్గమని పలువురు నేతలు పేర్కొన్నారు. చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి దోపిడి రాజ్యానికి అడ్డు కట్ట వేయాలని కేశిరెడ్డి హన్మంతు రెడ్డి, ఏసీరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణ రెడ్డి,మాయ రాజయ్య పర్వతాలు యాదవ్, టీ వీ పద్మ, కరుణ శ్రీ,పద్మ మరియు పలువురు నాయకులు పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంటు ఆధ్యుడే మాజీ అధ్యక్షుడు.అతను నెల నెలా వాటర్ ప్లాంటు నిర్వాహకుల వద్ద డబ్బులు తీసుకునే వాడని, ప్లాంట్ పెట్టుకోవాడానికి లెటరు ప్యాడ్ కూడా వ్రాసి ఇచ్చారని కూడా సదరు వాటర్ ప్లాంటు నిర్వాహకులు బస్తీలో ప్రతీ ఇంటికి కర పత్రాలు కూడా పంచడం కూడా జరిగింది.ఈ మాజీ కడిగిన ఆణిముత్యం ఐతే ఎందుకు నిరూపించుకోలేకపోయాడు. ఈ మాజికి చెప్పుకోవడానికి ఏమీ లేక ఈ రకంగా బస్తి వాసులను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు,కానీ కాలనీలో ఇప్పు ఇతనిని నమ్మడానికి ఎవరు లేరని శ్రీధర్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి,దొడ్ల రామి రెడ్డి,సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,మాయ బాల నరసయ్య,ఎడ్ల సంపత్ రెడ్డి,తడికల రాజీ రెడ్డి,వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కిరెడ్డి,చర్ల సత్యనారాయణ రెడ్డి,మల్లేశ్ యాదవ్,శ్రీ కాంత్,రాజనర్సింహ రెడ్డి,శరత్ రెడ్డి,వీరన్న,రొండ్ల రవీందర్ రెడ్డి,సునీల్,సాయి బాబా,వెంకటేశ్వర రెడ్డి,రమేష్ గుప్త,దొడ్ల సాయి రెడ్డి,మోహన్ రెడ్డి,తిరుపతి రెడ్డి,స్వామి,రాజిరెడ్డి,యాదగిరి వడ్డెర,మహేందర్ రెడ్డి,మల్లికార్జున్, వెంకట్ రెడ్డి,లక్ష్మణ్ మేస్త్రీ,జైపాల్ రెడ్డి,ఇంద్ర సేనా రెడ్డి,రాములు,మల్లారెడ్డి,భాస్కర్, పాండు,శ్రీనివాస్ రెడ్డి,వినోద్,కర్నాకర్ రెడ్డి,వెంకటేష్,స్వామి,నాగరాజు,రవి ,శేఖర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,నర్సింహులు,గోవర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,రవి,సుదర్శన్,రాజేందర్,భూ లక్ష్మి,మంజుల,కృష్ణా రెడ్డి,బుచ్చి రెడ్డి,భాస్కర్,ప్రకాష్,శివ గుప్త,సోమి రెడ్డి,రాజు మరియు ఇతర కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పైన పుకార్లు నమ్మవద్దు

### షరీఫ్ కు ఫోన్ లో మంత్రి నారా లోకేష్ హామీ



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**–రాష్ట్ర గౌరవనీయులైన మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య సలహాదారు మొహమ్మద్ అహ్మద్ షరీఫ్ ను ఉర్దూ జాయింట్ యాక్షన్ కమిటీ ఉర్దూ మీడియం పై వస్తున్న ప్రచారం గురించి శనివారం నాడు కలిసి వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలో గత కొద్ది రోజుల నుండి ఉర్దూ మీడియం పాఠశాలలు,ఎత్తివేత మరియు, సమీపంలో గల తెలుగు /ఆంగ్ల మోడల్ స్కూల్లో విలీనం చేయుట అనే ప్రచారం సాగుతుందని దీనిపై విచారణ జరిపించాలని షరీఫ్ కు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన షరీఫ్ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ తో ఫోన్ లో సంప్రదించారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ ఉర్దూ మీడియం స్కూళ్లను మూసివేతగాని,తెలుగు మధ్యమ పాఠశాలలో విలీనం చేయుట పూర్తిగా అవాస్తవమని,అలాంటి ప్రచారాలు నమ్మవద్దని, ఉర్దూ మన రాష్ట్ర రెండవ అధికార భాష అని, ఉర్దూ మైనార్టీ స్కూల్స్,ఉర్దూ ఉపాధ్యాయ నియామకాలు కొరకు,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నది తెలిపారు. ఎక్కడైనా ఉర్దూ మీడియం పాఠశాలలను మూసివేతగాని విలీనం చేయటం గాని జరిగినట్లయితే, అధికారులు ఇలాంటి చర్యలు చేపట్టిన తన దృష్టికి తీసుకురావాలని, ముస్లిం మైనార్టీ విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం షరీఫ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మైనార్టీ విద్యార్థుల తల్లిదండ్రులకు, మైనార్టీ విద్యార్థులకు సందేశ రూపంలో, ముస్లిం మైనార్టీ విద్యార్థులు, ఉర్దూ మీడియంలో ఉర్దూ ప్రథమ భాషగా, చదవాలని, సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ జేఏసీ నాయకులు, అతావుర్ రహేమాన్, ఇర్ఫానుల్లా,అబ్దుల్ హఫీస్, మహమ్మద్ ఇర్ఫాన్ పాషా,అబ్దుల్ లతీఫ్, మిర్జా జైగం అబ్బాస్,మిర్జా కరామత్ అలీ,మహమ్మద్అ బేగ్, మొహమ్మద్ అలీమ్, మొహమ్మద్ సనావుల్లా,ఆలియా బేగం, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# 1వ స్థానం అల్లు అర్జున్.. 25 మహేష్ బాబు..!



ఐ.ఎం.డిబి ఇండియన్ పాపులర్ సూపర్ స్టార్స్ అంటూ లిస్ట్ అనౌన్స్ చేసింది. ఈ లిస్ట్ లో టాప్ ప్లేస్ లో అంటే మొదటి స్థానంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నిలిచాడు. పుష్ప 2 తో నేషనల్ లెవెల్ లో ఆడియన్స్ ని మెప్పించాడు అల్లు అర్జున్. సో పుష్ప రాజ్ గురించి అందరు డిస్కస్ చేశారు. పుష్ప 2 లో అల్లు అర్జున్ మాస్ విధ్వంసం బాక్సాఫీస్ ని షేక్ చేసింది. అందుకే ఐ.ఎం.డిబి ఇండియన్ సూపర్ స్టార్స్ రేటింగ్ లో బాలీవుడ్ స్టార్స్ ని సైతం వెనక్కి నెట్టి నెంబర్ 1 గా నిలిచాడు అల్లు అర్జున్. ఇక ఆ తర్వాత ప్లేస్ అంటే సెకండ్ ప్లేస్ లో షారుఖ్ ఖాన్ ఉన్నాడు. థర్డ్ ప్లేస్ యష్ దక్కించుకున్నాడు. 4వ స్థానంలో రన్ బీర్ కపూర్, ఐదు దేవ్ ఉన్నారు. ఇక 7వ స్థానంలో ప్రభాస్, 8వ స్థానంలో రాం చరణ్ ఉన్నారు. ఈ లిస్ట్ లో 10వ స్థానంలో దళపతి విజయ్ దక్కించుకున్నారు. ఆ తర్వాత 11 నుంచి 25వ స్థానంలో రజినీకాంత్, దుల్కర్ సల్మాన్, ఎన్టీఆర్, కమల్ హాసన్, మహేష్ బాబు ఉన్నారు. ఐ.ఎం.డిబి ఇండియన్ సూపర్ స్టార్స్ లిస్ట్ లో అల్లు అర్జున్ నెంబర్ 1 స్థానంలో ఉండగా ఎన్టీఆర్ 23, మహేష్ బాబు 25వ స్థానంలో ఉన్నారు. ఐ.ఎం.డిబి ఫేమస్ సూపర్ స్టార్స్ అంటూ రిలీజ్ చేసిన ఈ లిస్ట్ లో అల్లు అర్జున్ అందరికన్నా ముందు ఉన్నాడు. ఐతే ఎన్టీఆర్ 23వ స్థానం, మహేష్ 25వ స్థానం లో ఉండటం వారి ఫ్యాన్స్ ని నిరాశపరుస్తుంది. ఇక ఈ లిస్ట్ లో టాప్ 10 లో తెలుగు హీరోలు అల్లు అర్జున్, ప్రభాస్, రామ్ చరణ్ మాత్రమే ఉన్నారు. మొత్తం 25 లో మాత్రం తెలుగు స్టార్స్ డామినేషన్ తెలుస్తుంది. దాదాపు ఐదుగురు స్టార్స్ ఈ లిస్ట్ లో ఉన్నారు.

# ఇది పండు కాదు అమృతం.. రోజుక్కటి తింటే చాలు జీవితంలో క్యాన్సర్ రానివ్వదు



కివీ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది పోషకాల గని. కివీ పండులో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. వీటితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కివీ పండ్లను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం.. గుండె ఆరోగ్యానికి మంచిది : కివీ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడటానికి సహాయపడుతుంది. అంతే కాకుండా కివీ పండులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. ఈ పండ్లలో ఉండే పీచు, యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. కివీ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఈ పండులో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. కివీ పండులోని న్యూరోట్రాన్స్మిటర్ సెరోటోనిన్ నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం కివీ పండు తినడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. నిద్రలేమి ఇది మంచి ఎంపిక. కివీ పండులో ఆస్తమాకు చెక్ : కివీ పండులోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు.. ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. కివీ పండు తినడం వల్ల శ్వాసకోస సమస్యలు, దగ్గు తగ్గిస్తుంది. కివీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, ఇతర ఫైటోకెమికల్స్ కూడా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివీ పండ్లను తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఎంపిక : కివీ పండులో కేలరీలు తక్కువ, ఫైబర్ అధికంగా ఉంటుంది. బరువు తగ్గాలని లేదా అదే బరువును కొనసాగించాలని ప్రయత్నిస్తున్న వారికి ఇది మంచి ఆహారం. ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అతిగా తినడాన్ని నివారించడంలో ఇది సహాయపడుతుంది. ఈ పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచవు. మధుమేహం ఉన్నవారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి ఇది మంచి ఆహారం. కంటి ఆరోగ్యానికి మంచిది : కివీ పండ్లలో లుటిన్, జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇవి వయసు సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. కివీ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

## కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు గా ఎన్నికైన - ఈగ శ్వేత రాజు ముదిరాజ్..



**కీసర, దమ్మాయిగూడ, ఫిబ్రవరి 01: (వార్తా ప్రభ)** దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఆర్ జి కే కాలనీ చెందిన ఈగ శ్వేత రాజు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు గా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఈగ శ్వేత ముదిరాజ్ మాట్లాడుతూ ఆలిండియా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అల్కలాంబ రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీత రావు,టి పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మరియు మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ రాజోల లక్ష్మక్క మరియు మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ అదేవిధంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చింతా నిర్మల్ రెడ్డి, స్టేట్ సెక్రటరీ అనంతలక్ష్మి జిల్లా జనరల్ సెక్రెటరీ మెరుగు సునీత సహకరించిన వారి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.

# హెల్మెట్ భారం కాదు రక్షణగా భావించాలి

### - పశ్చిమ జోన్ ఏసీపీ దుర్గారావు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1 (వార్తా ప్రభ ప్రతినిధి):**– హెల్మెట్ భారం కాదు రక్షణగా భావించాలని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని పశ్చిమ జోన్ ఏసీపీ దుర్గారావు అన్నారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో శనివారం సాయంత్రం హెల్మెట్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న చోదకులను నిలిపి కౌన్సెలింగ్ ఇచ్చారు. వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాల్లో ద్విచక్ర వాహన చోదకులే ఎక్కువ మంది మరణిస్తున్నారని చెప్పారు. హెల్మెట్ వినియోగిస్తే ప్రాణానికి రక్షణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు పాపారావు, విజయలక్ష్మి, ట్రాఫిక్ ఆర్ ఎస్సై బి.లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోమాలు నిక్కబొడిచే సీన్లతో వందేమాతరం షూటింగ్



**విస్సన్నపేట ఫిబ్రవరి 1 (వార్తా ప్రభ ప్రతినిధి)**బివి రత్నం వందేమాతరం చిత్రానికి సంబంధించి శనివారం ఏలూరు జిల్లా మండలం చిన్నంపేట గ్రామంలోనూ స్థానిక మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామంలోనూ షూటింగ్ జరిపారు. కలిసి ఉంటే కలదు సుఖం అంటూ ఉగ్గుపాలతో రంగరించిన దేశభక్తి స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో రోమాలు నిక్క పొడిచే డైలాగులతో గ్రామీణ వాతావరణం నకు కళ్ళకు కట్టినట్లు అధ్యంతం చిత్రం సాగుతుందని డైరెక్టర్ తెలియజేశారు. లెక్చరర్ శోభన్ స్ఫూర్తితో వందేమాతరం నినాదంతో సమాజంలో మార్పు తెచ్చేందుకు కథ నడుస్తుందని చెప్పడం జరిగింది.

# ఫిబ్రవరి 5న జరిగే ఫీజ్ పోరును జయప్రదం చేయండి – వెలంపల్లి శ్రీనివాసరావుపిలుపు

### ఫీజ్ పోరు గోడ పత్రికను ఆవిష్కరించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్న నగర మేయర్, పశ్చిమ నియోజకవర్గ వైకాపా కార్పొరేటర్లు, నాయకులు






**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రబాబు ప్రభుత్వం పేద విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఫీజ్ రియంబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిన వ్యక్తి చంద్రబాబనిమన పిల్లల తలరాతలు మార్చాలంటే చదువుతోనే సాధ్యమని నమ్మిన వ్యక్తి జగన్ అన్నారు.నాడు నేడు పనులను అటకెక్కించి స్కూల్ ల అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అడ్డుకుందని అందుకే ఫిబ్రవరి 5న జరిగే ఫీజ్ పోరును జయప్రదం చేయాలనీ కోరుతూ శనివారం మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసీపీ కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పేద విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. రాక్షసత్వంతో ఫీజ్ రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా పెద్ద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. విద్యార్థులు ఫీజ్ లు కట్టలేని పరిస్థితులలో కాలేజ్ యాజమాన్యాలు పిల్లలను వెళ్లగొడుతుంటే తల్లి దండ్రులు దిక్కుతోచలేని స్థితిలో నిలబడుతున్నారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజ్ రీయంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెడితే చంద్రబాబు ఫీజ్ రీయంబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసారని గుర్తుచేశారు. 2014 – 2019 మధ్యలోనే చంద్రబాబు ఉద్దేశపూర్వకంగానే రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా అటు యాజమాన్యాల ఇటు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారన్నారు. తన తండ్రి బాటలో వైయస్ జగన్ మరో రెండు అడుగులు ముందుకు వేసి 93 శాతం మంది పిల్లలకు మేలు చేశారన్నారు. మన పిల్లల తలరాతలు మార్చాలంటే చదువుతోనే సాధ్యమని నమ్మిన జగన్ ప్రభుత్వం విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన, అమ్మఒడి, గోరు ముద్ద వంటి పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసారన్నారు. గత విద్య సంవత్సరంలో డిసెంబర్ త్రైమాసికం వరకు జగనన్న ప్రభుత్వంలో విద్యా దీవెనకే 12 వేల 6 వందల 9 కోట్లు ఖర్చు చేసారన్నారు. పేద విద్యార్థుల పట్ల వైయస్ జగన్ కి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమ్మఒడి ఇంగ్లిష్ మీడియం మూడో తరగతి నుంచి టోఫెల్ మూడో తరగతి నుంచి సైబ్జెక్టు టీచర్ ను కూడా రద్దు చేశారన్నారు. 8 తరగతి పిల్లలకు టాబ్ లు, బైజూస్ కంటెంట్ లు కూడా లేవన్నారు. నాడు నేడు పనులను అటకెక్కించి స్కూల్ ల అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అడ్డుకుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సుమారు 2 వేల 8 వందల కోట్లకు పైగా ఫీజ్ రీయంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని మరో 11 వందల కోట్లు వసతి దీవెన బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. గతంలో చంద్రబాబు 2019 లో దిగిపోతూ 2 వేల 8 వందల కోట్లు ఫీజ్ రియంబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో పెట్టారన్నారు. మధ్యాహ్న భోజన బకాయిలు 148 కోట్లు పెడితే జగనన్న ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు ప్రభుత్వం పై నిందలు వేయకుండా ఆ బకాయిలను తీరుస్తూ వచ్చారని గుర్తు చేసారు. రానున్న రోజులో పెండింగ్ లో ఉన్న ఫీజ్ రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించని యెడల లోకేష్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు బారి మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, యలకల చలపతిరావు, నాయకులు డివి రెడ్డి, పెద్ది సాయి, సరగడ శంకర్ రెడ్డి, కూరాకుల నాగ, పిళ్ల సూరిబాబు (జగ్గు), గౌడిపేరు సుధీర్, తుపాకుల గురుమూర్తి రెడ్డి, గురుమహంతు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరుగుతున్నా.. పట్టించుకోరా....?

● వాహన దారులకు ప్రాణ సంకటకంగా మారిన బుడమేరుపై వంతెన ● కందులపాడు వద్ద శిథిలావస్థకు చేరుకున్న బుడమేరుపై వంతెన

● ఫ్రూట్స్ తో వెళుతున్న ట్రక్ ఆటో వంతెనపై పల్టీ కొట్టిన వైనం ● చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు





**జి.కొండూరు,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం కందులపాడు వద్ద బుడమేరుపై వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది.గతంలో బుడమేరు వాగు వరద ఉధృతికి ఈ వంతెన కూలిపోవడంతో రూ.55 లక్షలు నిధులు వెచ్చించి వంతెన పక్కనే లోలెవల్ చప్ట నిర్మించారు.ఓవర్ లోడ్ తో నిత్యం ప్రయాణిస్తున్న భారీ వాహనాల వల్ల ఈ లోలెవెల్ చప్ట కూడా శిథిలావస్థకు చేరుకుంది.కూలిన పాత వంతెన,లోలెవెల్ చప్టలకు ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్లు పూర్తిగా దెబ్బతిని పెద్ద గుంతలు,బండరాళ్లు బయట పడ్డాయి.ఈ అప్రోచ్ లపై ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ఆటో రిక్షాలు, కార్లు,ద్విచక్ర వాహనదారులకు ప్రాణ సంకటకంగా మారింది.ద్విచక్ర వాహనాలు బండరాళ్లపై స్కిడ్ అయ్యి కింద పడిపోతున్నాయి. దీంతో వాహనాలు నడిపేవారు గాయాలపాలవుతున్నారు. శనివారం విజయవాడ నుంచి ఫ్రూట్స్ (పండ్లు)లోడుతో మైలవరం మండలం చంద్రగూడెం వెళుతున్న ట్రక్ ఆటో అప్రోచ్ ఎక్కే క్రమంలో పల్టీ కొట్టింది. డ్రైవర్ కొద్దిపాటి గాయాలతో బయట పడ్డాడు.మరోవైపు ప్రయాణికులు, వాహన చోదకులు ఈ వంతెనపై వెళ్లేటప్పుడు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు.శిథిలమైన వంతెనపై ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా ? అని ఆర్ అండ్ బి అధికారులను, పాలకులను ప్రశ్నిస్తున్నారు. కనీసం అప్రోచ్ రోడ్లకైనా మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు.

## పదవి విరమణ చేస్తున్న మాస్టర్ రాంబాబుకు టిడిపి నేత గోపు సత్కారం..



**మచిలీపట్నం,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం పి. కానూరు మండల పరిషత్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ నేడు పదవి విరమణ చేసిన కందిమళ్ళ రాంబాబు ను కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు విద్యార్థులకు విద్య బుద్దులు నేర్పి కొన్ని వందల విద్యార్థుల జీవితాలను సన్మార్గం లో నడిపించిన రాంబాబు మాస్టర్ శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆంకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, మోపిదేవి కృష్ణా,పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలకు పెద్ద ఉపశమనం..

● మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ.



**మచిలీపట్నం,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** పార్లమెంట్ లో శనివారం ప్రవేశపెట్టిన 2025 -26 కేంద్ర బడ్జెట్ పేద మధ్య తరగతి కుటుంబాలకు ఉపశమనమని, గత బడ్జెట్లో కంటే ఈ బడ్జెట్ ఎంత ప్రయోజనారిగా ఉందని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఐదు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 75 వేల ఎంబిబిఎస్ సీట్లు కేటాయించడం స్వాగతం జరిగిన విషయమని అన్నారు మధ్యతరగతి పౌరుడు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా ఇన్కమ్ టాక్స్ పరిధిని 4 లక్షల నుండి 12 లక్షల పెంచడం దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుందని అన్నారు. గ్రామీణ అభివృద్ధి కోసం 2,66,817 కోట్లు కేటాయించటం ద్వారా దేశవ్యాప్తంగా గ్రామపంచాయతీలు అభివృద్ధికి దోహదం పడుతుందని బాలాజీ అన్నారు వ్యవసాయం అనుబంధ రంగాలకు 171437 కోట్లు, విద్యకు 1,28,650కోట్లు కేటాయించడం విద్యకు వైద్యకు వైద్యానికి వ్యవసాయానికి అగ్ర పీఠం వేసినట్లేనని బాలాజీ అన్నారు. న్యాయశాఖకు అదనపు నిధులు కేటాయించినట్లయితే న్యాయస్థానాలను నిర్మించి నూతన న్యాయమూర్తులను నియమించుకొని కేసులు పరిష్కారానికి మరింత దోహద ఉండేదని బాలాజీ అన్నారు.

## పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీ షా



**కంచికచర్ల,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** శనివారం ఉదయం కంచికచర్ల మండల పరిధిలోని పరిటాల గ్రామంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా పింఛన్ల కార్యక్రమం ప్రారంభించారు. మరియు ఇటీవల కేంద్ర కమిటీ ఆదర్శ గ్రామ జాబితాలో భాగంగా పరిటాల ను కూడా గుర్తించటం జరుగుట వలన పరిటాల గ్రామంలో కలయ తిరుగుతూ ప్రజల వద్ద ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పంచాయతీ పరిధిలో ఉన్న వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీని పరిశీలించి పనిచేసే సిబ్బందితో వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించడం జరుగుతుందని తెలియజేశారు గ్రామం లు ప్లాస్టిక్ రహిత గ్రామం గా తీర్చిదిద్దాలని దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకూడదని అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ ఎంపీడీవో లక్ష్మి, ఈ వో పీఆర్డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద శరవేగంగా అభివృద్ధి పనులు



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్యస్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ కార్యనిర్వాహణాధికారి జి హెచ్, వి, ఎస్ ,ఎన్, కిషోర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ రమ, ఏఈ రాజు, ఆలయ పాలక మండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడు కోట్ల 75 లక్షల రూపాయల దేవాలయ నిధులు తో అత్యాధునిక సౌకర్యాలతో ఆలయం వద్ద నూతనంగా కేశఖండనశాల, సులభ కాంప్లెక్స్ కోసం నిర్మిస్తున్న భవన నిర్మాణా పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ కు చెందిన తిరుపతమ్మ అమ్మవారి భక్తుడు చిన్నం యాదయ్య పేరుమీద వారి కుమారులు సుమారు కోటి 50 లక్షల రూపాయల సొంత నిధులతో 300 మంది భక్తులు విశ్రాంతి తీసుకునే విధంగా అత్యంత విశాలంగా నిర్మిస్తున్న విశ్రాంతి మందిరం నిర్మాణం కూడా తుది దశకు చేరుకున్నాయి. మరో రెండు నెలల కాలంలోనే ఈ నిర్మాణాలు మొత్తం ప్రారంభోత్సవాలు జరుపుకొని భక్తులకు అందుబాటులోకి రానున్నాయి. దీంతో దీర్ఘకాలంగా భక్తులు పడుతున్న ఇబ్బందులు తీరనున్నాయి. ఆలయం వద్ద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న కార్యనిర్వాహణ అధికారి జిహెచ్ వి.ఎస్, ఎన్, కిషోర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ రమా, ఏఈ రాజు పాలకమండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరావు మరియు సభ్యులకు భక్తులు అభినందన తెలుపుతున్నారు....

## దొమ్మేటి మృతి పలువురు సంతాపం



**అమలాపురం,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామానికి చెందిన దొమ్మేటి వెంకటస్వామి(బాబురావు) మృతి చెందారు. ఈయన శెట్టిబలిజ సంఘం వ్యవస్థాపకులు స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి మనవడు. దొమ్మేటి వెంకట స్వామి ఈయన కేంద్ర శెట్టిబలిజ సంఘ అధ్యక్షులుగా, శెట్టిబలిజ జాతి అభ్యున్నతికి కృషి చేశారు. సంఘీయులంతా సంఘటితంగా ఉండేందుకు ఈయన చేసిన కృషిని ఎనలేనిది.ఈయన బోడసకుర్రు గ్రామానికి సర్పంచ్ గా సుదీర్ఘ కాలం సేవలు అందించారు.ఈయన అకాలమరణానికి కోనసీమ జిఊ శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి, వాసంశెట్టి తాతాజీ, సంసాని నాని, రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ.వాసర్ల వెంకన్న,కుడిపూడి బాబు,చెల్లుబోయిన శ్రీను,ఇళ్ల శేషరావు, విత్తనాల శేఖర్, విత్తనాలమూర్తి,కేడి బ్రదర్స్,మర్తపర్తి నాగేంద్ర,గువ్వల రాజేష్, దొమ్మటి రాము,చిట్టూరి పెదబాబు, మట్టపర్తి రామారావు, కుడిపూడి జిజ్జి,గుతుల రాజు,చెల్లుబోయిన రమేష్,బొక్కా శ్రీను, కుడిపూడి భరత్ భూషణ్ కడలి లాల్. యనమదల పల్లంరాజు చిప్పిడి దుర్గారావు తదితరులు అశ్రునివాళ్లు అర్పించారు.

## మానవ జీవితంలో రసాయన శాస్త్రం కీలకం గా ఉంటుంది






**గుంటూరు,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు రసాయన శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన వక్తగా విచ్చేసిన బి జాయిస్ యన్ జె కుమారి (సైంటెన్స్ మహిళా కళాశాల విభాగాదిపతి ) మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో రసాయన శాస్త్రం యొక్క ఉపయోగాల గురించి మరియు విద్యార్థులకు పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు ఎలా వస్తాయో, ఏ విదంగా ప్రిపేర్ అవ్వాలో చెప్పారు. ఆహార పదార్థాలకు సంబంధించి, వస్త్ర పరిశ్రమ, ప్రయోగ శాలలో, వైద్యశాల లో రసాయన శాస్త్ర ఉపయోగం ఎంత కీలకం గా ఉంటుందో చెప్పారు. అదే విదంగా విద్యార్థి దశనుండే ప్రయోగవంతమైన అంశాలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, రసాయన శాస్త్ర ఉపయోగం గురించి మన చుట్టూ ఉన్న వాళ్లకు అవగాహనా కలగచేయాలని పేర్కొన్నారు. తరువాత రసాయనశాస్త్ర ఉపయోగాల గురించి విద్యార్థులకు పి పి టి ల ద్వారా తెలియచేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ భాను మురళి, రసాయన శాస్త్ర విభాగాదిపతి బి జ్యోతి, అధ్యాపకురాలు కుమారి వై అన్నపూర్ణ మరియు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లాడి



**కాకినాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బిందు మాధవ్ ని జనసేన నాయకులు, మల్లాడి రామారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ శనివారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ క్రమంలో ట్రస్ట్ తరపున డ్రగ్స్, మత్తు పదార్థాలపై సమాజంలో అవగాహన కల్పించడానికి అనుమతి కోరారు. దశాబ్ద కాలంగా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. కాకినాడ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు స్కాలర్షిప్‌లు , ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించినట్టు ఎస్పీ కి వివరించారు. స్వంత ఖర్చుతో కాకినాడలోని జీజీహెచ్ లో సేవా వాలంటీర్, మహిళా శిక్షకురాలి ద్వారా బాలికలకు ఆత్మరక్షణలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్టు తెలిపారు. సమాజంలో యువతను చెడగొడుతున్న డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలపై అవగాహన ప్రచారాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీని శాలువాతో సత్కరించారు.

## మధ్యతరగతి పౌరులకు ఊతమిచ్చే బడ్జెట్-కొల్లి నాగేశ్వరరావు



**జి.కొండూరు,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** లోక్ సభలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు ఊతమిచ్చేదిలా ఉందని బి.జె.పి స్టేట్ టీచర్ సెల్ కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన వార్తా ప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ బడ్జెట్ సీనియర్ సిడిజన్స్ తోసహా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గకలకు మధ్య తరగతి వ్యాపారుల కు సైతం సంతృప్తి నిచ్చేదిగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.వ్యవసాయ రంగంతో సహా MSME, ఎగుమతులు పెట్టుబడు లు సహా 6 రంగాల్లో సమూల మార్పు లు చేశారని,అన్ని వర్గాల ప్రజలకు ఈ బడ్జెట్ ఊతమిస్తోందని తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తగిన కేటాయింపుల బడ్జట్లో పొందుపర్చినందుకు కేంద్రప్రభు త్వానికి కొల్లి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇన్కమ్ టాక్స్ స్లాబ్ పెంపు తదితర అంశాలపై ఎన్జీజీవో సంఘం హర్షం



**విజయవాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** ఉద్యోగులు మధ్యతరగతి ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇన్కమ్ టాక్స్ స్లాబ్ రేట్లు మార్చాలని, స్టాండర్డ్ డిడక్షన్, ఆదాయ పరిమితిని పెంచాలని కోరుకుంటున్నామని, కానీ ఎన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తమ బడ్జెట్లో ఎటువంటి ప్రయోజనం కలిగించలేదని తెలిపారు. కానీ 2025 26 సంవత్సరానికి గాను ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉద్యోగులకు, మధ్యతరగతి ప్రజలకు 12 లక్షల వరకు ఆదాయం కలిగిన వారికి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వడం, కొత్త స్లాబ్ రేట్స్ ఇవ్వడం హర్షదాయకమని, దీనివల్ల ఉద్యోగికి సగటున 50,000నుంచి 70000 వరకు సంవత్సర కాలంలో ప్రయోజనం ఉంటుందని ఏపీ ఎన్జీవో సంఘ ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కి వడ్డీ మీద వచ్చే టిడిఎస్ టాక్స్ పరిమితిని 50 వేల నుంచి లక్ష వరకు పెంచడం కూడా కొంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందని ముఖ్యంగా పెన్షనర్స్ కు ఇది మంచి పరిణామాన్ని తెలిపారు. రెండు స్వయం నివాస గృహాల వరకు ఆదాయపు పన్నును బడ్జెట్లో మినహాయింపులు ప్రకటించడం కూడా మంచి చేసే పరిణామాన్ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నట్టుగా లక్ష కోట్ల రూపాయల వరకు ఆదాయపు పన్ను రాయితీని ఇవ్వటం ద్వారా ఉద్యోగ వర్గాలకు, మధ్యతరగతి వర్గాలకు, పెన్షనర్లకు ఊరట ఇచ్చినట్లు భావిస్తున్నామని ఏపీ ఎన్జీజీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.విద్యాసాగర్ తెలిపారు

## విద్యార్థుల భద్రత కోసం గో స్లో బోర్డులు ఏర్పాటు

● జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన




**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** అప్పనవీడు హైస్కూలు పూర్వ విద్యార్థి మొవ్వా రమేష్ , రంగ లక్ష్మి దంపతులు 15, 000 వేల రూపాయలు వితరణతో రోడ్ కు రెండు వైపులా వేగ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేశారు.వాటిని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు , ప్రధానోపాధ్యాయిని తోట పుష్పవతి తో కలిసి శనివారం ఉదయం ప్రారంభించారు. దాతలను ఉపాధ్యాయులు ఉపాధ్యాయతర సిబ్బంది విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బాబి , నాగేశ్వరరావు , రామకృష్ణ , దిల్దార్ బేగం , మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .దాత పాఠశాల అభివృద్ధికై మరింత ఆర్థిక సహకారాన్ని అందిస్తానని తెలిపినందుకు మారుబోయిన కోటేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

## యార్లగడ్డ సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన యార్లగడ్డ వెంకట్రావు



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** బాపులపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ సత్యనారాయణ కుమార్తె కొల్లిపర సంధ్య మంగళవారం అకాల మరణం చెందగా గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు స్వయంగా యార్లగడ్డ సత్యనారాయణ కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు. కొల్లిపర సంధ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండలం తెలుగుదేశం నాయకులు దయాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయి కళ్యాణి, అట్లూరి శ్రీనివాసరావు, నల్లిపోయిన గోపాలకృష్ణ, యార్లగడ్డ వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## వేతనజీవులకు కేంద్ర బడ్జెట్ ఊరట కలిగించడం సంతోషం...

● రాష్ట్ర పి ఆర్ టి యు అధ్యక్షులు సత్యనారాయణ..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** దశాబ్దాలుగా వేతనజీవులైన ఉద్యోగులకు భారంగా మారిన ఆదాయపు పన్ను పరిమితిని పెంచడం సంతోషదాయకం అని డెమొక్రటిక్ పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముక్కా సత్యనారాయణ అన్నారు. ఇప్పటి వరకు ఏడు లక్షల వరకు ఉన్న పరిమితిని పన్నెండు లక్షలకు పెంచడం, పన్ను మినహాయింపును నాలుగు లక్షల వరకు పెంచడం ఉద్యోగులకు కొనుగోలు శక్తి పెరిగేలా చేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఉద్యోగులు ఒక నెల నుంచి రెండు నెలల వేతనాన్ని పన్ను కింద చెల్లిస్తున్నారని సత్యనారాయణ తెలిపారు.

## గొర్రె పాటి ప్రసాద్ కీ నివాళ్లులు అర్పించిన వైసిపి నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముళ్ళపాడు గ్రామానికి చెందిన గొర్రెపాటి కుటుంబరావు తండ్రి గొర్రెపాటి ప్రసాద్ అనారోగ్య కారణంతో మరణించినారు, విషయాన్ని తెలుసుకొని శనివారం వారి నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వై సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి పార్టీ అధ్యక్షుడు నరాల మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎలమర్తి శ్రీనివాసరావు,వైసిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యదర్శి కన్నమాల శామ్యూల్ , తదితరులు నివాళులు అర్పించారు.

## ఫెడరేషన్ నందు అర్హత సాధించిన డా॥ గౌతమ్ స్కూల్ విద్యార్థి..



గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : ఆలిండియా సలంబం ఫెడరేషన్ నందు అర్హత సాధించిన డా॥ కె.కె. ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థి.. గత నెల జనవరి 30 నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు తమిళనాడు లోని కన్యాకుమారి నందు జరిగే ఆలిండియా సలంబం ఫెడరేషన్ ఛాంపియన్ షిప్ పోటీలకు గుడివాడకు చెందిన డా॥ కె.కె. ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థి బి.కార్తికేయ అర్హత సాధించి ఘనమైన ప్రతిభ చాటాడని ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థిని మరియు కోచ్ ఎన్. వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి మరియు ప్రశాంతీ లు అభినందించారు.

## కేంద్ర బడ్జెట్ పై అవగాహన సదస్సు



గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాల పి.జి. గ్రంథాలయం ఆద్వర్యంలో కేంద్ర బడ్జెట్ సమావేశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బడ్జెట్ సమావేశాలను విద్యార్థులకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపించి పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, అధ్యాపకులు, వి.నాగేంద్ర కుమార్, ఎం. భరత్ కుమార్, శ్రీమతి వి.విజయ కుమారి, శ్రీమతి ఎ.గ్రీష్మ అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రమణమూర్తి మృతి తీరని లోటు.. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ



గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : శనివారం ఎన్.టి.ఆర్. స్టేడియం నందు జనవరి 23న మరణించిన స్టేడియం కమిటీ జీవిత సభ్యులు, కీ॥శే॥ సూరపనేని వెంకట రమణ మూర్తి కి సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా హాజరైన సభ్యులు అందరూ కూడా వారి చిత్ర పటానికి పూజ చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించినారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ జైభారత్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీని స్థాపించి వ్యవసాయ పనిముట్లలో ఆంధ్రరాష్ట్రంలోనే అగ్రగామి సంస్థగా నిలిచిందన్నారు. ఎంతోమంది రైతులకి వ్యవసాయ కూలీలకి ఉపయోగపడే విధంగా రైతు పనిముట్లను తయారు చేసినటువంటి వ్యక్తి అందరికి సుపరిచితులని పేర్కొన్నారు. జాయింట్ సెక్రటరీ కిలారపు రంగప్రసాద్ మాట్లాడుతూ స్టేడియం కమిటీ జీవిత సభ్యులుగా వారి సేవలను అందించిన వ్యక్తి, స్టేడియం కమిటీకే కాకుండా వి.కె.ఆర్.& వి.ఎన్.బి. కాలేజీకు మరియు ఆటోనగర్ కమిటీ సభ్యులుగా ఉంటూ ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కారక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గుండెమడ వెంకట రాఘవేంద్ర రావు, వల్లభనేని లక్ష్మీ కృష్ణ వరప్రసాద్, మున్నలూరి లక్ష్మణ రావు, జీవిత సభ్యులు పర్వతనేని ఆనంద్, బొగ్గరపు తిరుపతయ్య, స్టేడియం సిబ్బంది, కోచెస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం సేవలు అభినందనీయం

● టిడిపి సీనియర్ నాయకులు లింగం ప్రసాద్



గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో లక్ష్మీ కంప్యూటర్స్ సహకారంతో ఫాదర్ బియ్యాంకి గర్ల్స్ హై స్కూల్ నందు 10 వ తరగతి విద్యార్థినులకు పరీక్షల నిమిత్తం ఉపయోగపడే వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు లింగం ప్రసాద్ విచ్చేసి విద్యార్థినులకు స్టడీ మెటీరియల్స్ సంబంధించిన వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమం చేస్తున్న పుట్టి హరి కుమార్ యాదవ్ ని అభినందిస్తూ మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలన్నారు. అలాగే టెన్త్ క్లాసులో 90% పైన తెచ్చుకున్న విద్యార్థినిలకు జూన్ నెలలో ప్రోత్సాక బహుమతులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేశంశెట్టి అజయ్ కుమార్ (ఎల్.ఐ.సి ఏజెంట్), మాకుల సత్యం, కంతేటి హరిబాబు, జాజుల తాతారావు, స్కూల్ హెచ్ఎం జి. జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది

● ఇది అందరకీ ఆమోదయోగ్యమైన బడ్జెట్

● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం



రామచంద్రపురం,,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మరోసారి తనదైన మార్కు చూపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఇది ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి బ్యాలెన్స్ గ్రాంట్ గా రూ.12,157 వేలకోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి ఫలాలు దేశప్రజలందరకీ అందాలన్నదే లక్ష్యంగా భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్ గా మార్చే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తన 2025-2026 బడ్జెట్లో వృద్ధిని వేగవంతం చేయడం, సమగ్ర అభివృద్ధి, ప్రైవేటు రంగ పెట్టుబడులు, కుటుంబ మనోభావాలను పెంచడం,భారత్‌లో పెరుగుతున్న మధ్యతరగతి వ్యయశక్తిని పెంపొందించడం, దేశంలో వెనుకబడిన జిల్లాల్లో ధన్ ధాన్య యోజనతో వ్యవసాయానికి పెద్దపీట వేసి రైతులకు తీపికబురు చెప్పిందని, కిసాన్ క్రెడిట్ కార్డులు రూ. 3 లక్షలనుండి 5 లక్షలవరకు పెంపు, పదికీలక రంగాలపై త్వరిత,సమ్మిళిత అభివృద్ధి,పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ఉందని మంత్రి సుభాష్ వివరించారు. ఇన్ కంటాక్సుపై భారీఊరట కలిగిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు సాధించిందని,120 కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు, 8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్‌వాడీ ద్వారా పౌష్టికాహారం దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు రూ.30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు,వచ్చే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు,దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు,జలజీవన్ మిషన్ కింద రూ.15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించే దిశగా బడ్జెట్ ఉందన్నారు.రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు, బొమ్మల తయారీలో దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలిపేలా ప్రత్యేక కార్యక్రమం తదితర అంశాలుపై ప్రోత్సాహం ఇవ్వడం శుభ పరిణామమని మంత్రి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు.

# ఐక్యంగా పనిచేద్దాం.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాని అఖండ మెజార్టీతో గెలిపిద్దాం : ఎమ్మెల్యే వెనిగండ్ల

● ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో టిడిపి - జనసేన - బిజెపి నేతల సమన్వయ సమావేశం..

● కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థికి.. గుడివాడ నుండి భారీ మెజార్టీ తీసుకొస్తామన్న కూటమి నేతలు..





గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు.. గుడివాడ నుండి అత్యధిక మెజార్టీ తీసుకువచ్చే బాధ్యతను మనమందరం తీసుకుందామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో.. గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో టిడిపి -జనసేన -బిజెపి శ్రేణులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు నేతృత్వంలో శనివారం ఉదయం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల శ్రేణులకు ఎమ్మెల్యే రాము, మరియు నాయకులు దిశా నిర్దేశం చేశారు. నేటి నుండి పోలింగ్ పూర్తి అయ్యేవరకు చెయ్యవలసిన పనులపై కూటమి నాయకులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికలకు ముందు మనమందరం ఏ విధంగా అయితే సమన్వయంతో పనిచేశామో అదేవిధంగానే ఇప్పుడూ పనిచేద్దామని ఎమ్మెల్యే రాము కోరారు. ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగనున్న దృష్ట్యా, మనమందరం ఈలోగా ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరును కలిసి.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా భారీ మెజారిటీతో గెలిచేలా కృషి చేద్దామని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 7 నెలల్లోనే అన్ని ఇబ్బందులను అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్న విషయాన్ని తెలియజేయాలని కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే రాము సూచించారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చాక సుమారు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని, ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయని ఈ విషయాన్ని కూటమి శ్రేణులు ఓటర్లకు వివరించాలన్నారు. అందరం ఐక్యతతో పనిచేసి సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అత్యధిక మెజార్టీ తీసుకువచ్చేలా కృషి చేస్తామని గుడివాడ నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయన పుష్పావతి, జనసేన పార్టీ నాయకులు సందు పవన్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ముఖ్య నాయకులు, మండల కమిటీల నాయకులు, అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడివాడ వాకర్స్ అసోసియేషన్ "ఉచిత మెగా వైద్య శిబిరం"

గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : ఈ రోజు అనగా ఆదివారం స్థానిక నీలామహల్ రోడ్‌లో గల అల్లంబడి నందు విజయవాడ సెంటిని హాస్పిటల్ వైద్య బృందం చే హార్ట్ స్పెషలిస్టులు జనరల్ డాక్టర్లు మరియు కంటి వైద్య నిపుణులు పలు రకాల వ్యాధులకు సంబంధించి వైద్య సేవలు అందించడానికి ఉదయం 9 గంటలకు వస్తున్నారనీ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ కార్యక్రమమును స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము ప్రారంభిస్తున్నారు. ఈ వైద్య క్యాంప్ నందు సుమారుగా 1000 నుంచి 1500 రూపాయలు వరకు గల టెస్టులను ఉచితంగా అందిస్తున్నారు. కావున వాకర్స్ మిత్రులు, గుడివాడ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సేవలను ఉచితంగా పొందగలరని సత్యనారాయణ కోరారు.

## వాసవి క్లబ్ వనిత విదర్భపురి ఆధ్వర్యం లో అమ్మవార్కి పంచామృత అభిషేకం..



గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : అమ్మవారు ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ వనిత విదర్భపురి గుడివాడ తరపున కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు కుంకుమ పూజ 102 కలశంలతో అమ్మవారికి పంచామృత అభిషేకము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొనగా, కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు 200 మంది పాల్గొన్నారు. వాసవి క్లబ్ వనిత విదర్భపురి తరపున 102 చెంబులు గోకవరపు ప్రియ, జాకెట్లు ముక్కలు శేగు పావని, కొబ్బరికాయలు దర్బి కుమారి అలాగే అమ్మవారికి చీర జాకెట్ పసుపు కుంకుమ తాత రజనీకుమారి దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాత రజనీకుమారి, వాసవి క్లబ్ వనిత విదర్భపురి ప్రెసిడెంట్ చలువాది లక్ష్మీ సురేఖ, సెక్రెటరీ బోండా నాగవల్లి, ట్రెజరర్ గోకవరపు రోహిణి, కటకం మహాలక్ష్మి, మధులత, కటకం శ్రీ మహాలక్ష్మి, రవ్వ గిరిజ, రవ్వ శాంతి ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం కి ప్రాజెక్ట్ చైర్మన్ గా కొత్త జ్యోతి నిర్వహించారు.

## దేశగతినే మార్చే అద్భుతమైన బడ్జెట్.. సూరే గాంధీ



గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ బడ్జెట్ అన్ని వర్గాల వారికి బాగుందని భారతీయ జనతా పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూర్య లక్ష్మీనారాయణ (గాంధీ) హర్షం వ్యక్తం చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్లో ప్రవేశపెట్టిన కొన్ని ముఖ్యమైన అంశాలు దేశంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అంజి అందించే విధంగా జల జీవన పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయి ఇవ్వటం, క్లీన్ టెక్ మిషన్ ద్వారా సోలార్ మరియు ఈవీ బ్యాటరీల పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వటం, ఈ దేశంలో పప్పు ధాన్యాలు ఉత్పత్తికి స్వయం వృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం ముఖ్యంగా కందులు మినుములు వంటి వాణిజ్య పంటలను కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకరించడం, కిసాన్ క్రెడిట్ ద్వారా ఇచ్చే పరిమితిని మూడు లక్షల నుండి 5 లక్షలకు పెంచడం, ఎం ఎస్ ఎం ఈ స్కీములకు ఇచ్చే రుణ పరిమితిని ఐదు కోట్లు నుండి 10 కోట్లకు పెంచడం, స్టార్ట్ అప్ లకు ఇచ్చే రుణాలు 10 కోట్ల నుండి 20 కోట్లు పెంచడం, సీనియర్ సిటిజనులకు టీడీఎస్ కి ఇచ్చే మినహాయింపును 50 వేల రూపాయల నుండి లక్ష వరకు పెంచడం, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజల కోసం 12 లక్షల వరకు వాదాయపన్ను పరిమితిని పెంచడం, పరిశ్రమలను ప్రోత్సహించడానికి నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ మిషన్ ను ఏర్పాటు చేయడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అశ్వ వాహనం పై శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి



ఆగిరిపల్లి, ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : ఆగిరిపల్లిమండలం, ఆగిరిపల్లి లో వెంచేసివున్న శ్రీ శోభనాచల వేగ్ర లక్ష్మీనర్సింహా స్వామి వార్ల మాఘమాస రధసప్తమి తిరునాళ్ళు మహెూత్సవములు ఎంతో అంగరంగ వైభవంగా జరిపించబడుతున్నాయి . ఈ తిరునాళ్ళు మూడో రోజు కార్యక్రమం లో స్వామి వారు అశ్వ వాహనం పై గ్రామ పుర వీధుల లో దర్శనమి చ్చినారు. స్వామి వారి ఊరేగింపు వెంట చేక్క భజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం రాత్రి 8 గంటలకు స్థానిక పెద్ద కొట్టాయం లో స్వామి వారి కళ్యాణమహెూత్సవం అంగ రంగ వైభవం గా జరిగింది . ఈ కార్యక్రమానికి కైంకర్యపరులు గా యాదవ సంఘం వారు వ్యహరించారు. ఈ కల్యాణమ హెూత్సవం తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.

## వైభవపేతంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారి వార్షిక అష్టాదశ బ్రహ్మోత్సవము



హైదరాబాద్,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : శ్రీ రామ్ నగర్, వాసవి జిపి ట్రెన్స్ ఏడిపి అపార్ట్మెంట్స్ సర్వీస్ రోడ్డు నానాక్ రామ్ గూడ లో భక్తుల కొంగు బంగారమైన భక్తవత్సలుడు అయినా శ్రీ అభయాంజనేయ స్వామి వారి దివ్య దేవాలయంలో 18 వ వార్షిక మహెూత్సవములు 30 జనవరి 2025 నుండి 2 ఫిబ్రవరి 25 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇట్టి 18వ వార్షిక మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి అనగానే అభయమిచ్చే వాడని ధైర్యం ఇచ్చేవాడని ఆందోళనలు దూరం చేసేవాడని గెలుపును అందించేవాడని భయాన్ని దూరం చేసేవాడని అని అంటాం. మరి అలాంటి భగవంతుడికి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఏటేటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వస్తున్న ఆలయ చైర్మన్ జె యాదవరావుని అభినందిస్తూ ఈ కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ చైర్మన్ యాదగిరి రావు, జక్కు నర్సింగరావు, రమేష్, సహదేవ్, ఈ దివ్య దేవాలయంలో అభయాంజనేయ స్వామి 18వ వార్షిక మహెూత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ భగవంతుని ఆశీస్సులు గైకొనగలరని మరియు ఆ భగవంతుని స్మరిస్తూ తన్మయత్వంలో మునిగిపోవాలని, ఆ భగవంతుడు దేశ ప్రజలందరిలోనూ ధైర్యం సల్పి కార్యోన్ముఖులుగా తీర్చిదిద్దాలని ఆ దేవుడిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో బేరి కుటుంబ సభ్యులు మరియు భక్తులు పెద్ద వేద పండితులు మరియు భజన మండలి సభ్యులు కళాకారులు కర్ణాటక నుండి గజరాజును పిలిపించి ఘనంగా సీతారాముల ఆంజనేయ స్వామిని పుర వీధుల వెంబడి బాజా భజంత్రీలతో ఘనంగా ఊరేగింపు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ జక్కు యాదగిరి రావు, యాదవ్ రావు, నర్సింగ్ రావు, రమేష్,సహదేవ్, కుటుంబ సభ్యులు, పరిసరాల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు పెదమల్లు..



గుడివాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ అధ్యక్షులు పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్తా (బాబ్జి) అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పెద్దమల్లు గోపాల కృష్ణమూర్తి, గుడివాడ ఎమ్మెల్యే రాము, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ తాతా రజనీకుమారి, క్యాబినెట్ జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదె మోహన్ బాబు, జిల్లా ఇంచార్జ్ శేగు బబిత, జోన్ చైర్ పర్సన్ చీదెళ్ల లక్ష్మి, క్లబ్ పూర్వపు అధ్యక్షులు కోట సూర్య వెంకట రాము, బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ క్లబ్ సభ్యులు బచ్చు ఉమామహేశ్వరావు, కంతేటి హరినాథ్ బాబు, పాబోలు వీర వెంకట సత్యనారాయణ ఆర్యవైశ్య ప్రముఖులు గోకవరపు సునీల్, యక్కల మణిదీప్, తిరువీధి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్రం బడ్జెట్

● ఆంధ్ర ప్రదేశ్ రాష్టానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు ● ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విజయవాడ,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) : దేశ సమ్మిళిత అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. 2047 నాటికి మనం అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలిపేందుకు వికసిత్ భారత్ విజన్ ను ప్రకటించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపించేలా ఉంది. రాజకీయ అవసరాల కంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించింది. రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడం వల్ల సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుంది. అదే విధంగా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆ వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోంది. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయి. పి.ఎం. ధన్ ధాన్య యోజన మూలంగా వెనకబడ్డ జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, ఋణ సౌకర్యాలు కల్పన తప్పనిసరిగా రైతులకు ప్రోత్సాహం లభిస్తుంది. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగింది. పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి ఆ ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేసే అవకాశం లభించింది. పోలవరం ప్రాజెక్ట్ కి రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామం. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుంది. విశాఖ ఉక్కు పరిశ్రమకి రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షణ ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టం చేశారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు ఇవ్వడం ద్వారా పోర్టు సామర్థ్యం పెరుగుతుంది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188